


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 90 | గురువారం 1 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 90 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 1 THURSDAY MAY 2025 PAGES : 8 Rs :2-00

## యునిసెఫ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధి మరియు సాధికారత కల్పించేందుకు యునిసెఫ్‌తో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ప్రభుత్వం, యూనిసెఫ్ మూడు ప్రధాన యువశక్తి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాయి.ఈ మేరకు ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ, యునిసెఫ్ యువాహ్ ప్రతినిధులు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా యునిసెఫ్, ఏపీఎస్ఎస్ డీసీ పరస్పర సహకారంతో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ (వైఎఫ్ఎస్ఐ), యూత్ హబ్, పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ (పీ2ఈ) కార్యక్రమాలను అమలు చేయనున్నారు. ఇంటికో వ్యాపారవేత్త, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ఇవి ఎంతగానో తోడ్పాటును అందించనున్నాయి. యువతలో నవీన ఆవిష్కరణలు, ఇంక్లూజన్, స్థిర జీవనోపాధి అవకాశాలను పెంపొందించనున్నాయి.యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ ద్వారా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యసించే 2 లక్షల మంది యువతకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉద్యోగ సృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అందించేందుకు యూనిసెఫ్ గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు. యూత్ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించిన బహుభాషా డిజిటల్ వేదిక ద్వారా యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, వాలంటీర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ (పీ2ఈ) కార్యక్రమం ద్వారా 15 నుంచి 29 సంవత్సరాల మధ్యగల యువతకు ఉచితంగా అంతర్జాతీయ స్థాయిలో డిజిటల్, ప్రొఫెషనల్ నైపుణ్య శిక్షణను అందిస్తారు.

## బైపోల్ కోసం నేను చనిపోవాలట

### జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు



అమరావతి: ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి పార్టీల నేతలు చేస్తున్న వ్యాఖ్యలు కొత్త టర్న్ తీసుకుంటున్నాయి. గోదావరి జిల్లాల్లో మూడు పార్టీల మధ్య కొత్త లెక్కలు మొదలయ్యాయి. మూడు పార్టీలు సమన్వయంతో పని చేయాలని పార్టీల నేతలు చెబుతున్నా సాధ్య పడటం లేదు. ఇప్పుడు పశ్చిమ గోదావరి జిల్లాలో తాడేపల్లి గూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఆయన చేసిన కామెంట్స్ మూడు పార్టీల్లోనూ చర్చగా మారాయి. తా డేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచ లన వ్యాఖ్యలు చేసారు. తనతో ఉన్న కొంత మంది నాయకులు తాను చనిపోవాలని కోరుకుంటున్నారని చెప్పుకొ చ్చారు. తాను ఎన్డీఏ ఎమ్మెల్యే ని, నేను చనిపోతే బై ఎలక్షన్స్ వస్తే కొంతమంది ఎమ్మెల్యే అయిపోవాలని చూస్తున్నారంటూ సంచలనానికి తెర లేపారు. ఎవరి త్యాగాల వల్ల తనకు ఎమ్మెల్యే సీటు రాలేదు మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తే నియోజకవర్గ ప్రజలు తనను గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ మెజార్టీతో గెలిపించారని చెప్పుకొచ్చారు. తాను గెలిచాక తాడేపల్లి గూడెం నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తున్నానని బొలిశెట్టి వివరించారు.ని యోజకవర్గంలో అధికారులను బెదిరిస్తున్నా రని బొలిశెట్టి చెప్పుకొచ్చారు. అధికారంలో తాము ఉన్నామని.. ఎమ్మెల్యే చెప్పేది చేస్తే సహించమని అధికారులను హెచ్చరించటం ఏంటంటూ నిలదీసారు. అధికారులను ఇబ్బంది పెట్టి, బెదిరిస్తే సహించేది లేదు-అధికారులను కాపాడు కుంటానని స్పష్టం చేసారు. తాను చనిపోయిన తర్వాత వారు ఎమ్మెల్యే అవ్వాలని కోరుకుంటున్నా రని.. ఇది సరైన విధానం కాదన్నారు. తాను ఎవరి దయ దక్షిణ్యాల వలన గెలవలేదని చెప్పారు. తన నియోజకవర్గాన్ని మరో పిఠాపురం చేసేస్తామని అంటున్నారని.. తానేమీ చేతికి గాజులు తొడుక్కోలేదని బొలిశెట్టి తేల్చి చెప్పారు.తాను స్థలాలు, పొలాలు పూడ్చ లేదని చెబుతూనే..తనకు ఓట్లు వేసిన ప్రజల కోసం తాను పని చేస్తున్నానని వివరించారు. ఏ తెలుగుదేశం పార్టీ కార్యకర్త ను తాను ఇబ్బంది పెట్టలేదు శాసన సభ్యుడిగా తనకు గౌరవం నాకు ఇవ్వాలని సూచించారు. తాను నాశనమై పోవాలని కోరుకునే వారు ఇక తన వద్దకు రావద్దని సూచించారు. టీడీపీ నేతలను ఉద్దేశించి ఇప్పుడు బొలిశెట్టి చేసిన వ్యాఖ్యల పైన కూటమి పార్టీల్లో చర్చ మొదలైంది.

## సింహాచలం మృతులకు రూ. 25 లక్షల పరిహారం



అమరావతి: సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రూ. 300 టికెట్ కౌంటర్ వద్ద గోడ కూలి మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షల పరిహారం ప్రకటించింది. గాయపడిన వారికి రూ. 3 లక్షల చొప్పున అందించనున్నట్టు తెలిపింది. గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రులు, ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పరిహారం అందజేయాలని ఆదేశించారు. అలాగే, బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగం కల్పించాలని సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయస్వామి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై వివరాలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు.

## సింహాచలం ఘటన దురదృష్టకరం: డిప్యూటీ సీఎం పవన్



అమరావతి: సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతిచెందిన దుర్ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన దురదృష్టకరమన్న జనసేనాని... మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అందరూ ధైర్యంగా ఉండాలని కోరారు. అనంతరం ఆయన ఈ ఘటన గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. హోంమంత్రి అనిత ఘటనాస్థలిలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అటు సీఎం చంద్రబాబు కూడా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు.

## భారత్ దాడి భయాలు: కుప్పకూలిన పాక్ స్టాక్ మార్కెట్




న్యూఢిల్లీ : భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు పాకిస్థాన్ స్టాక్ మార్కెట్‌ను కుదిపేశాయి. భారత్ రానున్న 24 నుంచి 36 గంటల్లో సైనిక చర్యకు దిగవచ్చని పాకిస్థాన్ సమాచార శాఖ మంత్రి హెచ్చరించడంతో పెట్టుబడిదారుల్లో భయాందోళనలు తలెత్తాయి. ఈ భయాలతో బుధవారం ట్రేడింగ్‌లో పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ భారీ నష్టాలను చవిచూసింది.ట్రేడింగ్ ముగిసే సమయానికి కీలకమైన కేఎస్ఈ-100 సూచీ ఏకంగా 3,545.61 పాయింట్లు (3.09 శాతం) పతనమైంది. మంగళవారం 114,872.18 వద్ద ముగిసిన సూచీ, బుధవారం 111,326.58 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ ప్రారంభం నుంచే అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది.పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ రాబోయే 24 నుంచి 36 గంటల్లో పాక్‌పై సైనిక దాడులకు పాల్పడే అవకాశం ఉందని పాకిస్థాన్ సమాచార శాఖ మంత్రి అతవుల్లా తరార్ చేసిన ప్రకటన మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీసిందని ఇస్మాయిల్ ఇక్బాల్ సెక్యూరిటీస్ సీఈఓ అహ్ఫాజ్ ముస్తఫా తెలిపారు. “మంత్రి ప్రకటనతో పెట్టుబడిదారులు భయపడి, ప్రస్తుతానికి ఈక్విటీల నుంచి వైదొలగి సురక్షిత మార్గాలను చూసుకుంటున్నారు” అని ఆయన పేర్కొన్నారు.

## పవన్ కల్యాణ్ ఇప్పుడు ప్రాయశ్చిత్త దీక్ష చేయాలి: వెల్లంపల్లి



అమరావతి: సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించడం ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందని వైసీపీ నేత, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆరో పించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ దుర్ఘటనకు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. చందనోత్సవానికి లక్షలాదిగా భక్తులు వస్తారని తెలిసినా, ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయడంలో ఉదాసీనంగా వ్యవహరించిందని వెల్లంపల్లి అన్నారు. నాసిరకం పనుల వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. సమీక్షా సమావేశాల్లో పాసుల పంపిణీపై చర్చించారే తప్ప, భక్తుల భద్రత, సౌకర్యాలపై దృష్టి పెట్టలేదని ఆరోపించారు. మంత్రులు అక్కడే ఉన్నా ఏర్పాట్లను పట్టించుకోలేదని, కనీసం టాయిలెట్ సౌకర్యం కూడా కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.గతంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాటను ప్రస్తావిస్తూ, వరుస ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం బాధ్యత తీసుకోవడం లేదని విమర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పుడు ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ఆలయాల్లో జరుగుతున్న అపచారాలపై మాట్లాడాలని కోరారు. ఘటనలపై కమిటీలు వేసి చేతులు దులుపుకోవడం సరికాదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వెల్లంపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడొద్దని హెచ్చరించారు.

## కులగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం



న్యూఢిల్లీ : దేశంలో కులగణన నిర్వహణపై కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి చేపట్టబోయే జాతీయ జనాభా లెక్కల సేకరణతో పాటే కులాల వివరాలను కూడా సేకరించనున్నట్లు స్పష్టం చేసింది. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం అనంతరం, తీసుకున్న నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వివరిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.దేశవ్యాప్తంగా ఎంతోకాలంగా చర్చనీయాంశంగా ఉన్న కులగణన అంశంపై కేంద్రం తన వైఖరిని స్పష్టం చేసింది. అధికారిక జనాభా గణాంకాల సేకరణ ప్రక్రియలోనే కులాల వారీగా వివరాలను నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.ఇదే సమయంలో, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సొంతంగా చేపడుతున్న కులాల సర్వేలపై ఆయన స్పందించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వేలలో పారదర్శకత కొరవడిందని కేంద్రం అభిప్రాయపడినట్లు మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాలు అనుసరిస్తున్న సర్వే విధానాలపై కేంద్రం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన మాటలను బట్టి తెలుస్తోంది.

# ఎడిటోరియల్

## యుద్ధం ప్రారంభించాలంటే ఈ వ్యూహం సిద్ధం చేసుకోవాల్సిందే!

ప్రపంచ చరిత్రను తిప్పి చూస్తే, యుద్ధాలు ఎన్నిసార్లు జయాలు అందించినా, వాటి దీర్ఘకాలిక ప్రభావాలే ఆ దేశాల భవిష్యత్‌ను రూపుదిద్దాయి. గెలిచిన దేశాలకూ, ఓడి పోయిన దేశాలకూ రెండింటికీ తగిన గుణ పాఠాలే ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో, భారత్ పాక్‌పై యుద్ధం ప్రారంభించాలంటే, తాత్కాలిక విజయానికి మాత్రమే కాదు.. భవిష్యత్ భద్రతా, ఆర్థిక, సామాజిక స్థిర త్వానికి కూడా దోహదపడేలా వ్యూహం సిద్ధం చేసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.యుద్ధం ప్రారంభించే ముందు విజయం ఎలా కనిపించాలి, శాంతి ఎలా సాధించాలి అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు సిద్ధం చేసుకున్నప్పుడు మాత్రమే, యుద్ధం విజయవంతం అవుతుంది. లేదంటే అది మరో అంతులేని సమస్యల చక్రవ్యూహంగా మారిపోతుంది. యుద్ధం తాత్కాలిక గర్వాన్నిచ్చి, దీర్ఘకాలికంగా దేశాన్ని క్షీణింపజేసే ప్రమాదం సైతం కూడా ఉంటుంది.యుద్ధం అనేది ఒక చక్రం.. ప్రారంభించినప్పుడు మాత్రమే కాదు, దాన్ని ముగించి, విజయాన్ని సుస్థిరం చేయడం కూడా సమాన ప్రాధాన్యం గలది. భారత్‌కు పాక్‌పై యుద్ధం ప్రారంభించడం కేవలం ఆగ్రహానికి ప్రతిస్పందనగా మాత్రం కావొద్దు. అది ఒక జాతీయ భద్రతా వ్యూహం తుది దశ. అందుకే, ప్రతీ అడుగు, ప్రతీ నిర్ణయం, దీర్ఘకాలిక దృష్టితో, ప్రణాళిక బద్ధంగా తీసుకోవాలి. క్షణిక విజయాలు కాక, శాశ్వత స్థిరత లక్ష్యంగా ముందుకెళ్లాలి. యుద్ధం ప్రారంభించే ముందు విజయం, శాంతి ఎలా సాధించాలనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు సిద్ధం చేసుకున్నప్పుడు మాత్రమే, యుద్ధం విజయవంతం అవుతుంది. లేదంటే అది మరో అంతులేని సమస్యల చక్రవ్యూహంగా మారిపోతుంది.భారత్ ఎప్పటికీ ఆక్రమణ దురుద్దేశంతో కాక, అవసరమైన పక్షాన మాత్రమే శస్త్రాన్ని ఎత్తుకున్న దేశంగా పేరుగాంచింది. కానీ పాకిస్తాన్ మిలిటరీ తరచూ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ, ఎక్కడో ఒకచోట సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడుతుంది. ఈ నేపథ్యంలో, భారత్‌కి తగిన ప్రతి చర్య తీసుకోవడం తప్పనిసరి అవుతుంది. ఈ దశలో యుద్ధం ప్రారంభించటమే సరైనదా కాదా? యుద్ధం ప్రారంభించిన తర్వాత మన లక్ష్యాలు ఏమిటి? దానికి మనం సిద్ధమా? అనే దానిపై స్పష్టత ఉండాలి. యుద్ధ ప్రారంభానికి ముందే కీలక వ్యూహాలు రచించుకోవాలి. యుద్ధం ఎందుకు చేస్తున్నామో స్పష్టంగా నిర్దిష్ట లక్ష్యంతో నిర్వచించాలి. ఆ నిర్దిష్ట లక్ష్యం స్పష్టంగా లేకపోతే, యుద్ధం అనవసరంగా పరిణమిస్తుంది, లక్ష్యచ్యుతమవుతుంది. యుద్ధం వల్ల సాధించదలచుకున్న లక్ష్యాన్ని ఖచ్చి తంగా నిర్వచించాలి. ఒకవేళ భారత్ పీఓకేను తిరిగి స్వాధీనం చేసుకోవడం, ఉగ్రవాద మౌలిక కేంద్రాలను ధ్వంసం చేయడం, పాకిస్తాన్ మిలిటరీ శక్తిని నాశనం చేయడం, అంతర్జాతీయంగా పాక్‌ను బహిష్కరించాలనే పరిస్థితి తేవడం వేరు.. యుద్ధం చేయడం వేరు.యుద్ధం వల్ల ఏర్పడే ఆర్థిక భారం ఎలా భరించాలన్న దానిపై ముందస్తు ప్రణాళిక ఉండాలి. యుద్ధం ఖర్చులు ఎంత ఉండబోతున్నాయో కచ్చితంగా అంచనా వేయాలి. ఒక్క యుద్ధ సంవత్సరం ఖర్చు కనీసం 8-9 లక్షల కోట్లు. ఇది జీడీపీకి సుమారు 3% అదనపు భారం. రక్షణ, పునర్నిర్మాణ వ్యయాలు, భద్రతా వ్యయం పెరుగుదల మొదలైన వాటిని సమర్థవంతంగా నిర్వహించే దిశగా ప్లాన్ ఉండాలి, దీనికి ముందస్తుగా బడ్జెట్ సిద్ధం చేయాలి, అవసరమైన చోట పెట్టుబడులు మళ్లించాలి.దేశంలో ప్రజల సహనం, మద్దతు, దేశభక్తిని నిలబెట్టుకునేలా ప్రభుత్వాలు ముందస్తుగా కార్యక్రమాలు రూపొందించాలి. విపక్షాలు, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సహకరించేలా సమన్వయం కావాలి. దేశీయంగా మీడియా, సామాజిక మాధ్యమాల్లో ప్రజలను జాగ్రత చేయాలి. రేషన్ పంపిణీ, విద్యుత్, నీటి సరఫరాలపై ముందస్తు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. యుద్ధ ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఇతర ప్రాంతాలకు సురక్షితంగా తరలించేందుకు ప్లాన్లు సిద్ధం చేయాలి. రేషన్ పంపిణీ వ్యవస్థ, వైద్య సేవలు, ప్రజల గమనికల కోసం ప్రత్యేక చర్యలు (జనరల్ మొబిలైజేషన్ ప్లాన్) సిద్ధంగా ఉండాలి. యుద్ధ సమయంలో నగరాలు, పరిశ్రమలు, విద్యుత్, నీటి సరఫరాలపై దాడులు జరిగితే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉండాలి. సరిహద్దు రక్షణను బలపరచాలి. లైన్ ఆఫ్ కంట్రోల్ (%ూశీజ%) ద్వారా ముమ్మరంగా ఆక్రమణ ప్రణాళికలు సిద్ధం చేయాలి. ప్రత్యేక దళాల్ని ఉగ్రవాద మౌలిక కేంద్రాలపై దాడులకు సిద్ధం చేయాలి.విజయం సాధించిన తర్వాత కూడా పరిసర దేశాల్లో విధేయ ప్రభుత్వాలు ఏర్పరచడం, శాంతి నిలుపుదల దళాలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. లేకపోతే శూన్యతలో తిరిగి ఉగ్రవాద సంస్థలు, మిలిటెంట్లు విస్తరిస్తారు. పాకిస్తాన్ మిలిటరీ లేదా ఉగ్రవాద తిరుగుబాట్లు, పీఓకేలో స్వతంత్ర ఉగ్ర దళాల తిరుగుబాట్లు, పాక్ మిలిటరీ ఎత్తుగడలు తట్టుకోవడానికి ముందస్తు చర్యలు అవసరం. చైనా పాక్‌కు మద్దతుగా ముట్టడి చర్యలు తీసుకుంటే, ద్విపక్ష సంబంధాలు మరింత క్షీణించవచ్చు. ఆ ప్రమాదాన్ని తట్టుకోగల సన్నద్ధత ఉండాలి. యుద్ధం కారణంగా పెరిగిన ద్రవ్యోల్బణాన్ని, మందగించిన వృద్ధిని తిరిగి నిలబెట్టుకోవడానికి, ఆర్థిక సంస్కరణలు, విదేశీ పెట్టుబడుల పునర్నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి అవసరం.

## బాపట్ల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా టి.మోహన్ రాజు



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 30: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా టి.మోహన్ రాజు పదవి బాధ్యతలు చేపట్టారు. టీ.మోహన్ రాజు బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుండి డివిజనల్ పౌర సంబంధాల అధికారి గా పనిచేస్తూ రెండు సంవత్సరాలు బాపట్ల జిల్లాలో పనిచేశారు. అనంతరం 2024 సంవత్సరం జనవరిలో జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పై నెల్లూరు జిల్లాకు వెళ్లారు. నవంబర్ మాసంలో డిప్యూటేషన్ పై జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాపట్ల జిల్లాకు ప్రభుత్వం నియమించడం జరిగింది. తిరిగి బాపట్ల జిల్లా సమాచారశాఖకు పూర్తి ఆదనపు భాద్యతల పై అసిస్టెంట్ డైరెక్టర్ గా ప్రభుత్వనియ మించడంజరిగింది. జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయంలో బుధవారం సాయంత్రం పదవీ బాధ్యతలను ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ డైరెక్టర్ కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ సహాయకులు పద్మావతి, జూనియర్ సహాయకులు రవి , సుభాని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి ప్రజా రాజధాని అఖండ స్వాగతం

**-సభ విజయవంతం కోసం సమిష్టిగా కదులుదాం**

**-మండల సమన్వయ సమావేశాలలో చిత్తూరు తెదేపా పార్లమెంట్ అధ్యక్షుడు పరిశీలకుడు సిఆర్ రాజన్**

**- పెద్ద ఎత్తున తరలి రండి ఎమ్మెల్యే ఏలూరి**



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 30: అమరావతి రాజధాని పునఃనిర్మాణానికి వస్తున్న ప్రధాని మోదీకి అఖండ స్వాగతం పలకాలని చిత్తూరు తెదేపా పార్లమెంట్ అధ్యక్షుడు, వన్యకుల క్షత్రియ చైర్మన్,పరిశీలకుడు సిఆర్ రాజన్ పేర్కొన్నారు. బుధవారం చిన్నగంజాం, ఇంకొల్లు, యద్దనపూడి ,కారంచేడు,పర్చూరు మండలాల పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మోదీ పాల్గొనే సభను విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాజధాని నిర్మాణం పున ప్రారంభం మన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు పడతాయన్నారు.మే నెల 2వ తేదీన అమరావతి లో రాజధాని పనులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్నారని ఈ సభను కనివిని ఎరుగని రీతిలో విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజాప్రతినిధులు సమన్వయంతో సభా వేదికకు ప్రతి బస్సు వెళ్లేలా చూడాలన్నారు.ముఖ్యంగా రైతులు, విద్య, వైద్య, వివిధ రంగాలకు చెందిన వారు హాజరయ్యేలా చూడాలన్నారు. బస్సులు బయల్దేరే వేళలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ప్రతి గ్రామం నుంచి సభకు వచ్చే వారికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వెల్లడించారు. తాగు నీరు, ఆహారం తదితరాలను ముందుగానే సిద్దం చేసుకోవాలని నేతలకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి పార్టీ శ్రేణులకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పర్చూరు నియోజకవర్గ అగ్రభాగాన ఉంటుందని నరేంద్ర మోడీకి స్వాగతం పలికే కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గం పాత్ర ప్రముఖంగా ఉండాలన్నారు. ప్రతి నాయకుడు కార్యకర్త సమన్వయంతో సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోద వీరయ్య, శ్రీనివాసరావు, రామకృష్ణ, మార్కు, రంగయ్య, సీతయ్య తారకరామారావు, సురేంద్రబాబు, కాసిం, చౌదరి, శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు విశేష సేవలు అందించిన దాసరి సుబ్రహ్మణ్యం అభినందనీయులు: అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్




రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 30: సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ కొనియాడారు. పోలీస్ శాఖకు 34 సంవత్సరాలపాటు విశేష సేవలను అందించి పదవి విరమణ పొందిన ఏఎస్ఐ 2729 దాసరి సుబ్రహ్మణ్యంను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఏప్రిల్ 30 న బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వీసీ హాల్ నందు అడిషనల్ ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. దాసరి సుబ్రహ్మణ్యం 1990 సంవత్సరంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్ గా నియమితులయ్యారు. 2005లో ఏఆర్ విభాగం నుండి సివిల్ కు కన్వర్షన్ అయినారు. సిఐడి, కోస్టల్ సెక్యూరిటీ ఫోర్స్ లతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు పదోన్నతులు పొంది ప్రస్తుతం బాపట్ల స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వహిస్తున్నారు. 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు చేసిన సేవలకు గాను ప్రభుత్వము నుండి మొత్తం 120 రివార్డులు, సేవ పథకం అందుకున్నాడు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ 2729 దాసరి సుబ్రహ్మణ్యం అతడి సతీమణి లను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖలో 34 సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించి ఏఎస్ఐ స్థాయిలో పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ తరువాత శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని సూచించారు. ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి విజయ సారథి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉప విద్యుత్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన మంత్రి వాసంశెట్టి శుభాష్



రామచంద్రపురం ఏప్రియల్, 30 : రామచంద్రపురం నియోజక వర్గంలో లో వోల్టేజ్ సమస్యను అధిగమించడా నికి వెల్ల గ్రామం వద్ద నూతన 33/11 కెవిఉప విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. బుధవారం మంత్రి వెల్ల గ్రామంలో నూతనంగా నిర్మించదలచిన 33/11 కేవి ఉప విద్యుత్ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ద్రాక్షారామ ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో వేసవి కాలంలో అధిక లోడ్ కారణంగా ఉప విద్యుత్ కేంద్రంపై భారం పడుతుండడంతో లో వోల్టేజ్ సమస్యలు తలెత్తుతునాయన్నారు. లో వోల్టేజ్ సమస్యలను అధిగమించడానికి నూతనంగా వెల్ల గ్రామంలో రూ 3 కోట్ల 5 లక్షల 67 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా 33/11 కే వి ఉప విద్యుత్ కేంద్రాన్ని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడం మూలంగా ద్రాక్షారామ విద్యుత్ ఉపకేంద్రం పై లోడు భారం తగ్గడంతోపాటు వెల్ల, వెల్ల సావరం, ఏరుపల్లి, హసన్బాద, ఉండూరు, బికే పాలెం, ద్రాక్షారామ, కన్నడ తోట, ఆదివారపు పేట గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం వీలవుతుందన్నారు. పనులు వేగవంతం చేసి విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారురామచంద్రపురం నియోజకవర్గంలో ఎక్కడ లో వోల్టే సమస్య తలెత్తకుండా చూడాలని విద్యుత్ అధికారు లను మంత్రి ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా మూడు కిలోవాట్ల వరకు సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పరచుకుని విద్యుత్ను ఆదా చేయడానికి రాయితీను అందిస్తుం దన్నారు. ఒక కిలో వాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్లను ఏర్పరచుకోవడా నికి 30 వేలు ,2 కిలో వాట్లు ఇతే 60 వేలు, మూడు కిలోవాట్ల సామర్థ్యం గల రూఫ్ టాప్లను ఏర్పరచు కోవడానికి గరిష్టంగా 78000 వరకు రాయితీని ప్రభుత్వం అందిస్తుందన్నారు. బీసీలకు అయితే అదనంగా మరో 20 వేల రూపాయ లు సబ్సిడీ అందించడం జరుగుతుందని.. ఎస్సీ వినియోగదారులైతే పూర్తిగా ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పరుస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియో గపరచు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీ ఎల్ ఎస్ ఈ యడ్ల విజయానంద్, ఈఈ కే రత్నారావు, డి ఈ ఈ కే మురళీమోహన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రమణారావు, రామచంద్రపురం ఎంపీపీ అంబటి భవాని, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# చంద్రబాబు విజన్ మేరకు అమరావతి పునః నిర్మాణం..

## టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్




కాకినాడ,( రాయల్ జర్నలిజం) సీఎం చంద్రబాబు చాలా దూరదృష్టి గల వ్యక్తిని అతనికి ప్రత్యేకమైన ఒక ప్రణాళిక ఉందని అందులో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతికి భావితరాలకు ఉపయోగపడేలా అన్ని సౌకర్యాలు, వసతులతో నిర్మాణం చేస్తున్నారని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. చంద్రబాబు గతంలో హైటెక్ సిటీ వంటి నగరాలను అభివృద్ధి చేశారని తద్వారా ఎన్నో వేల కోట్ల టర్నోవర్ జరిగి ఎంతో మందికి ఉపాధి కలిగిందని చెప్పారు. బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో జ్యోతుల నవీన్ కుమార్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ముందుగా పహల్గాం మృతులకు నివాళులర్పించగా తర్వాత సింహాచలంలో భక్తులు మృతి చెందడంపై సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ పెట్టుబడులు పెట్టించేందుకు ఆసక్తి కనబరచలేదని అమరావతి రాజధాని అభివృద్ధికి తిరిగి ప్రాణం ఎక్కించేలా వ్యవస్థలను పునరుద్ధరించేందుకు లక్ష కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ను ప్రభుత్వం రూపొందిస్తుందన్నారు. 65 వేల ఎకరాల్లో 217 కిలోమీటర్లకు 8 లేన్ వెడల్పు 52 రోడ్లపై 8 వేల కోట్లు పెట్టి రాజధాని అనుసంధాన రహదారులవైపు అడుగులు తీస్తోందన్నారు. రాజధాని అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 2,700 మిలియన్ల డాలర్ల విలువైన విపణిలోనుంచి పెట్టుబడులకోసం కృషి చేస్తోందని చెప్పారు.రాజధానిలో పునర్నిర్మాణ పనులకు 48 వేల కోట్ల వ్యయంతో ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్రాధమికంగా, మొదటి దశలో 15 వేల కోట్ల నిధులు మంజూరు కాగా జాతీయ జర్మనీ డెవలప్మెంట్ బ్యాంకు సహకారంతో 5 వేల కోట్ల ఫండ్ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. గతంలో టీడీపీ ప్రభుత్వం నిర్మించిన బిల్డింగ్ టెండర్లను గృహాల పథకానికి మారుస్తూ మళ్లీ కట్టించేందుకు 44వేల కోట్లు మంజూరు చేశారన్నారు. మొత్తం 15 వేల 400 కోట్లతో నిర్మాణానికి ప్రణాళిక, నివాస సముదాయాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రథమ రాజధాని అమరావతి ప్రణాళిక 175 నివాస పథకాలతో యువత, ఉపాధికి దోహదం చేస్తుందన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధికి 175 నివాస పథకాల్లో మొదటి దశ ప్రారంభం అయిందన్నారు. అభివృద్ధిలో భాగంగా, రాజధాని నిర్మాణంలో 52 రోడ్ల విస్తరణ పనులు మొదలవడం హర్షించదగ్గ విషయమన్నారు. మాజీ సీఎం జగన్ హయాంలో రాజధానికి కులముద్ర వేసి నిర్వీర్యం చేశారన్నారు. మూడు రాజధానులు, వరదలు వస్తే మునిగిపోతుందంటూ జగన్ చంద్రబాబు హయాంలో నిర్మించిన అసెంబ్లీ సచి వాలయంలో కూర్చుని తప్పుడు ప్రచారం చేసేవారన్నారు. మే 2వ తేదీన ప్రధాని మోదీ అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని నవీన్ తెలిపారు.

# గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో చోటు సంపాదించిన వ్యక్తికి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట తొలి ఉదయం.

జగ్గయ్యపేట పట్టణానికి చెందిన సామంతుల క్రాంతి కుమార్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు. డిశంబర్ 1, 2024 లో హల్లెల్ మ్యూజిక్ స్కూల్, విజయవాడ వ్యవస్థాపకులు పాస్టర్ అగస్టీన్ దండింగి ఆధ్వర్యంలో సంగీత వాయిద్య ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో 18 దేశాల నుంచి 1100 మంది సంగీత కళాకారులు పాల్గొని ఆన్లైన్లో గంటపాటు సరళీ స్వరాలను కీబోర్డుపై ఆలపించి ఆ వీడియోలను ఇన్స్టాగ్రామ్ లో అప్లోడ్ చేసి ఈ ఘనత సాధించారు. 1100 మంది పాల్గొనగా 1046 మంది ఈ రికార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడలో మెట్రోపాలిటన్ మిషన్ చర్చిలో జరిగిన రికార్డు గ్రహీతల సదస్సులో పాస్టర్ దండింగ్ అగస్టిన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య క్రాంతి కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# బదిలీపై వెళ్తున్న మేజిస్ట్రేట్‌లకు అభినందన



జగ్గయ్యపేట రాయల్ జర్నలిజం

జగ్గయ్యపేట పట్టణంలోని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం రాత్రి జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొప్పుల శ్రావణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మైలాబత్తుల శోభారాణి లు జగ్గయ్యపేట నుండి బదిలీ అయిన సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాగ సుందర్ రావు అధ్యక్షతన అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనిర్ సివిల్ జడ్జి శ్రావణి మాట్లాడుతూ తనకు జగ్గయ్యపేట తల్లి లాంటిదని ఇక్కడ పనిచేయటం మొదటిసారి అయినప్పటికీ సీనియర్ న్యాయవాదుల నుండి తాను ఎంతో నేర్చుకున్నానని, ప్రతి ఒక్క సీనియర్ న్యాయవాది నుండి ఒక్కొక్క విషయాన్ని తాను నేర్చుకున్నాను అన్నారు. న్యాయవాదుల యొక్క సహకారంతో తాను బెంచ్ ని నడిపించానని తనకు సహకరించిన ప్రతి ఒక్క న్యాయవాదికి కృతజ్ఞతలు తెలిపారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శోభారాణి మాట్లాడుతూ తాను 33 సంవత్సరాలకు పైగా జ్యుడీషియల్ లో పనిచేసేనని కానీ ఈ జగ్గయ్యపేటలో పనిచేయటం తనకెంతో అనుభవాన్ని నేర్పింది అన్నారు. తెలంగాణ, ఆంధ్ర లో మేజిస్ట్రేట్ గా పనిచేసేనని తన యొక్క మెజిస్ట్రేట్ కాలంలో 6,200 తీర్పులు ఇచ్చాను అన్నారు. న్యాయవాదులు, జడ్జీలు నిరంతరం విద్యార్థులేని, వారు చట్టాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలని, న్యాయవాది, మెజిస్ట్రేట్ సమన్వయంతో కలిసి పనిచేసినప్పుడే కోర్టు సజావుగా నడుస్తుందన్నారు. జూనియర్ న్యాయవాదులు క్రమంగా కోర్టుకు వచ్చి సీనియర్ల యొక్క అనుభవాలను వారు వాదించే తీరును గమనించాలని, జూనియర్ న్యాయవాదులు భయాన్ని వీడాలని అప్పుడే జూనియర్లు రేపటి సీనియర్లు అవుతారని తెలిపారు. అనంతరం న్యాయవాదులు ఇరువురు జడ్జీలను శాలువాలు, పూల బొకాయేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో న్యాయ వాదులు ఈ వి జగన్నాధరావు, కాసరగడ్డ నాగేశ్వరావు, సామినేని వెంకటేశ్వరరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాయపూడి శ్రీనివాసరావు, వి మధు, కరణం నరసింహరావు, గోనెల వెంకటేశ్వర్లు, దామాల సంతోష్, అన్నేపాగ కాంతారావు, ఏజిపి టి ఎల్ నరసింహారావు, ధనుంజయుడు, కే లక్ష్మీనారాయణ జోన్నెబోయిన శ్రీనివాసరావు, కరణం నర్సిరెడ్డి, ఎం ఆంజనేయులు, బూడిద నరసింహారావు, దాసరి నాగేశ్వరరావు బెజవాడ బిక్షమయ్య, పి నాగరాజు, ప్రసాద్, తిరుపతిరావు, వెంకటరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపు

సింహాచలం రాయల్ జర్నలిజంచందనోత్సవం పురస్కరించుకొని భక్తులు సౌకర్యార్థం ఉచిత మెడికల్ క్యాంపు ఆప్ సబ్ కి ఆవాజ్ స్వచ్ఛంద సంస్థ ( అధ్యక్షుడు శివ వడ్లమూడి), విజ్ఞాన్ ఫార్మా కాలేజ్, లీవ్ ఇన్స్యూర్, సత్యం కాలేజ్ ఆఫ్ నర్సింగ్ మేడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఈ క్యాంపు నిర్వహణ సింహాచలం కొండపైన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థినీ విద్యార్థులు చురుకుగా పాల్గొని రక్తపోటు, మధుమేహం వాటి పై సరైన అవగాహన కల్పించారు. భక్తులు ఆరోగ్యం పట్ల ఉన్న సందేహాలు నివృత్తి చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంకు భక్తులు నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో ముఖ్య భూమిక పోషించిన విజ్ఞాన్ ఫార్మా అసోసియేట్ ప్రొఫెసర్ రాజేష్( లివ్ ఇన్సుర్), మెడికవర్ సిబ్బంది, విజ్ఞాన్ ఫార్మా కాలేజ్, సత్యం నర్సింగ్ కాలేజ్ మరియు ఆప్ సబ్ కి ఆవాజ్ స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ బావిశెట్టి కిరణ్ కుమార్ కు ఆలయ సిబ్బంది, భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మల్కాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




జగ్గయ్యపేట రాయల్ జర్నలిజం

ఈరోజు జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో మల్కాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడినది. ఈ శిబిరంలో మొత్తం 176 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో జనరల్ విభాగంలో 170 మందికి, కంటి వైద్యం విభాగంలో 157 మందికి, మరియు బ్లడ్ టెస్ట్, షుగర్, బిపి టెస్ట్ లు జరిపి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. కంటి పరీక్షల విభాగంలో 68 మందికి కళ్లజోడులు అవసరము అవ్వగా వారికి త్వరలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్ళజోడులు ఇవ్వటం జరుగుతుందని, అలాగే కంటి పరీక్షలలో 51 మందికి శుక్లముల ఆపరేషన్లు, 8 మందికి పొరలు ఆపరేషన్ అవసరం అయినట్లు గుర్తించడం జరిగింది. వారికి త్వరలో శంకర్ నేత్రాలయం విజయవాడ వారిచే ఆపరేషన్ చేయించగలమని జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్ట వెంకట నరసింహారావు తెలిపినారు, ఈ కార్యక్రమంలో ముల్లంగి రామకృష్ణారెడ్డి, గుత్తా నాగేశ్వరరావు, గనపనేని పిచ్చయ్య చౌదరి సర్పంచ్ అంబోజీ జాను, గంగవరపు వెంకటేశ్వరరావు, కళ్యాణం భాస్కరరావు, అత్తులూరి కృష్ణ, బట్టు వెంకయ్య ,ఎర్రమల్లెలు, బంధం నాగేశ్వరరావు ఫౌండేషన్ తరపున లింగాల, గౌరవరం గ్రామాల నుండి జయప్రద ఫౌండేషన్ తరపున వచ్చిన స్వచ్ఛంద సేవా కార్యకర్తలు సేవలు అందించినారు.

# కోదండ రామాలయంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం



జగ్గయ్యపేట రాయల్ జర్నలిజం

విజయవాడ పటమట శ్రీ కోదండ రామాలయం ఆలయంలో నేడు జనసేన పార్టీ నాయకులు పెన్నూరు దామోదర్ రావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ అమ్మిశెట్టి వాసు , ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ , కంట్రోల్ జోన్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్ , జనసేన పార్టీ నాయకులు డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ , గాదిరెడ్డి అమ్ములు , కొండవీటి ఈశ్వర్ స్థానిక జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్షయ తృతీయ సందర్భంగా దద్దోజనం పంపిణీ



జగ్గయ్యపేట రాయల్ జర్నలిజం

శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో ఈ రోజు అక్షయ తృతీయ సందర్భంగా దాతల సహకారంతో దద్దోజనం పంపిణి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట ఎస్సై బి రాజు చేతుల మీదగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ వాసవి సేవా సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడుపేరూరి నరసింహారావు, జిల్లా సెక్రటరీ పెనుగొండ రామకృష్ణ, టౌన్ సెక్రటరీ స్వామి కృష్ణమూర్తి, వరగాని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బోనాల సంబురం.. ఆ రోజు నుంచే ప్రారంభం



హైదరాబాద్: తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల జాతర సందడి మళ్లీ మొదలుకానుంది! ఆషాఢమాసంలో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. ఈసారి బోనాల పండుగ ఎప్పుడు ప్రారంభంకానుంది.. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఎప్పుడు జరగనున్నాయి.. అసలు ఈ పండుగ వెనుక ఉన్నచారిత్రక ప్రాముఖ్యత ఏంటి.. ఎప్పటి నుంచి తెలంగాణలో బోనాల పండుగ జరుపుకుంటున్నారు అన్న విషయాలు తెలుసుకోవాలంటే ఇది చదవండి..తెలంగాణ అనగానే అందరికి గుర్తుకు వచ్చేది హైదరాబాద్, చార్మినార్, బిర్యానీ ఆ తర్వాత ప్లేస్‌లో బోనాలు నిలుస్తుంది. ఆషాఢమాసంలో ప్రారంభమయ్యి నెల రోజుల పాటు సాగే బోనాల ఉత్సవం చూడటానికి చాలా మంది హైదరాబాద్‌కు తరలి వస్తుంటారు. ఇక సికింద్రాబాద్ ఉజ్జయిని మహాంకాళి అమ్మవారి బోనాల సంబురం చూడటానికి రెండు కళ్లు సరిపోవు. బోనాలు మరుసటి రోజు జరిగే రంగం కోసం కూడా జనాలు ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. ఇక తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత నుంచి ప్రభుత్వం బోనాలను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే 2025 బోనాలకు సంబంధించి కీలక విషయం ప్రకటించింది. ఈ ఏడాది బోనాలు ఎప్పటి నుంచి ప్రారంభం కానున్నాయో వెల్లడించారు. ఆ వివరాలు..తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా భావించే ఆషాఢమాస బోనాలు జూన్ 26వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. అదే రోజు గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారికి తొలిబోనం రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్పించనున్నారు. జులై 13న సికింద్రాబాద్ మహంకాళి(లష్కర్), అదే నెల 20న లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాల ఉత్సవాలు జరగనున్నాయి.ఈ మేరకు అధికారులు ప్రకటన విడుదల చేశారు.నెలరోజుల పాటు జరగనున్న బోనాల ఉత్సవాలు..జూన్ 26న ప్రారంభం అయ్యి.. జూలై 24 న ముగుస్తాయని దేవదాయ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 26న గోల్కొండ అమ్మవారికి మొదటి పూజతో ఆషాఢ బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. రెండవ పూజ జూన్ 29న, మూడవ పూజ జూలై 3న , నాల్గవ పూజ అదే నెల అనగా జూలై 6న , 5వ పూజ జూలై 10వ తేదీన, 6వ పూజ13న, ఏడవ పూజ17న, ఎనిమిదో పూజ 20వ తేదీన జరగనున్నాయి. చివరగా జూలై 24న 9వ పూజ తరువాత బోనాల ఉత్సవాలు ముగుస్తాయి.

ప్రాముఖ్యత, చరిత్ర : బోనాల పండుగ 19వ శతాబ్దంలో అనగా 1813 ప్రాంతంలో హైదరాబాద్ రాష్ట్రంలో ప్రారంభమైందని నమ్ముతారు. ఒక కథనం ప్రకారం, హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ఒకసారి తీవ్రమైన ప్లేగు వ్యాధి వ్యాపించింది. అప్పుడు ఉజ్జయినిలో ఉన్న హైదరాబాద్ సైనిక దళం మహాకాళి అమ్మవారిని తమ ప్రజలను కాపాడమని ప్రార్థించింది. ఒకవేళ ప్లేగు తగ్గిపోతే హైదరాబాద్‌లో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని మొక్కుకున్నారు. ప్రజల నమ్మకం ప్రకారం, ప్లేగు వ్యాధి తగ్గిపోయింది, ఆ తరువాత సైనికులు తిరిగి వచ్చి వారు ఇచ్చిన మాట ప్రకారం అమ్మవారి విగ్రహాన్ని స్థాపించారు. అప్పటి నుండి బోనాలు జరుపుకోవడం ఒక సంప్రదాయంగా మారింది.

# సింహాచలం ఘటన పై తెలంగాణ సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.. మృతుల కుటుంబాలకు..



హైదరాబాద్: సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో జరిగిన ప్రమాదం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో భక్తులు మరణించిన ఘటన తీవ్ర ఆవేదనను కలిగించిందన్నారు. భారీ వర్షాల కారణంగా గోడ కూలడంతో జరిగిన ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటు చేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కాగా, మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు.

# ఏపీ ప్రజలకు బిగ్ అలర్ట్.. ప్రధాని పర్యటనతో ఈ రూట్‌లలో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు




అమరావతి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో రాజధాని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా మే 2న ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయి. చెన్నై, విశాఖపట్నం వెళ్లే వాహనాలను మళ్లిస్తున్నారు. భారీ వాహనాలను నిలిపివేసి, రాత్రి 9 గంటల తర్వాత అనుమతిస్తారు. ప్రయాణికులు సహకరించాలని పోలీసులు కోరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న అమరావతిలో రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు వస్తున్నారు. ఈ క్రమంలో మే 2న ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. వాహనదారులు, ప్రయాణికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని పర్యటన, బహిరంగ సభ సజావుగా జరిగేందుకు, ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నారు.ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపుల గురించి డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కార్యక్రమం సజావుగా సాగేందుకు, జాతీయ, రాష్ట్ర రహదారులపై ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు వీలుగా ఈ చర్యలు చేపట్టామన్నారు. చెన్నై నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలు విజయవాడ మీదుగా కాకుండా ప్రకాశం జిల్లా త్రోవగుంట నుంచి చీరాల, బాపట్ల, రేపల్లె, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లాలి. విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే వాహనాలు కూడా ఇదే దారిలో వెళ్లాలన్నారు.చిలకలూరిపేట నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలు ఎన్‌హెచ్-16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి వంతెన, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ గుండా వెళ్లాలని సూచించారు. చెన్నై నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలు బోయపాలెం క్రాస్ నుంచి ఉన్నవ, ఏబీపాలెం, వల్లూరు, పాండ్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి వంతెన, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లాలని సూచించారు.గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలు బుడంపాడు క్రాస్ నుంచి తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుమూడి వంతెన, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లాలన్నారు. గన్నవరం నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు ఆగిరిపల్లి, శోభనాపురం, గణపవరం, మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మీదుగా.. విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు హనుమాన్ జంక్షన్ నుంచి నూజివీడు, మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మీదుగా వెళ్లాలి. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలు కూడా ఇదే దారిలో వెళ్లాలన్నారు.బరువులు మోసే పెద్ద వాహనాలకు ఈ రూల్స్ వర్తించవని.. వాటిని కొన్ని చోట్ల ఆపి, రాత్రి 9 గంటల తర్వాత పంపిస్తారన్నారు. చెన్నై నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలను చిలకలూరిపేట, ఒంగోలు, నెల్లూరు దగ్గర ఆపుతారని.. విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్, పొట్టిపాడు టోల్‌గేట్ దగ్గర ఆపుతారన్నారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# చున్నీ కారణంగా యువతి ప్రాణం పోయింది.. చిన్న పొరపాటు, అమ్మాయిలూ జాగ్రత్త



అనకాపల్లి: అనకాపల్లి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అచ్యుతాపురం మండలం వద్ద బైక్ పై వెళ్తుండగా చున్నీ బైక్ చక్రంలో చిక్కుకుపోవడంతో కళ్యాణపు రామదుర్గ అనే యువతి మృతి చెందింది. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రామదుర్గకు 9 నెలల క్రితమే వివాహం కాగా, భర్త ఉద్యోగం కోసం అచ్యుతాపురం వచ్చి కాపురం పెట్టారు. చెవి నొప్పి రావడంతో ఆసుపత్రికి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కోటి ఆశలతో పెళ్లి చేసుకుని కొత్త జీవితంలోకి అడుగుపెట్టారు ఆ దంపతులు.. భర్తకు ఉద్యోగం కూడా రావడంతో కొత్త జీవితం ప్రారంభిస్తున్నామనే ఆనందంలో ఉంది యువతి. ఇంతలోనే ఊహించని ఘటన జరిగింది.. చున్నీ రూపంలో మృత్యువు ఆమెను వెంటాడింది. ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిల్చింది.. చిన్న పొరపాటుతో పాపం యువతి ప్రాణం పోయింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం దగ్గర జరిగిన ఘటన ఆవేదనను మిగిల్చింది.అనకాపల్లి జిల్లాలో ఒక ఈ విషాదకర సంఘటన జరిగింది. అచ్యుతాపురం మండలంలో చున్నీ బైక్ చక్రంలో చిక్కుకుపోవడంతో కళ్యాణపు రామదుర్గ అనే యువతి మరణించింది. తూర్పుగోదావరి జిల్లా కేసనకుర్రుకు చెందిన రామదుర్గకు.. కోనసీమ జిల్లా పోలవరానికి చెందిన విన్నకోట మోహన్‌కృష్ణతో 9 నెలల క్రితం వివాహం జరిగింది. ఆమె భర్త మోహన్‌కృష్ణకు అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్లో ఉద్యోగం వచ్చింది. దీంతో వారు అచ్యుతాపురం దగ్గరలో ఒక ఇల్లు అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు.సోమవారం రాత్రి రామదుర్గకు చెవి నొప్పి రావడంతో భర్త ఆమెను ఆసుపత్రికి తీసుకువెళుతున్నాడు. ఈ క్రమంలో హరిపాలెం దగ్గర వారి బైక్ వెళుతుండగా.. రామదుర్గ చున్నీ బైక్ వెనుక చక్రంలో పడింది. అది ఆమె మెడకు చుట్టుకోవడంతో ఊపిరాడకపోయింది. వెంటనే స్థానికులు వెంటనే స్పందించి చున్నీని కత్తిరించారు. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. పెళ్లయిన 9 నెలలకే నూరేళ్లు నిండాయా అంటూ తల్లిదండ్రులు కన్నీటిపర్యంతం అయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భర్తతో కొత్త జీవితం ప్రారంభించిన యువతి ఇలా అర్ధాంతరంగా చనిపోవడంతో స్థానికంగా విషాదచాయలు అలముకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో కిరాణా వ్యాపారి దుర్మరణం

మరోవైపు సబ్బవరం మండలం గొర్లెవానిపాలెం కూడలి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కిరాణా వ్యాపారి ప్రాణాలు కోల్పోయారు. మల్లునాయుడుపాలేనికి చెందిన సత్యవరపు శ్రీనివాసరావు కిరాణా వ్యాపారి కాగా.. ఆయన స్కూటీతో గొర్లెవానిపాలెం కూడలి సమీపంలో ఆగి ఉన్న లారీ ముందు నుంచి రోడ్డు దాటుతుండగా వేగంగా వస్తున్న సింహాచలం డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు చనిపోయారు. మృతుడు శ్రీనివాసరావుకు భార్య పద్మావతి, కుమారులు సంతోష్‌కుమార్, సాయికుమార్ ఉన్నారు. సబ్బవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీనివాసరావు అతని కుటుంబ సభ్యులతో కలిసి మే 4న చార్‌ధామ్ యాత్రకు వెళ్లేందుకు టికెట్లు బుక్ చేసుకున్నారు.. ఇంతలోనే ఈ ఘటన జరిగింది.

# పులితో సెల్ఫీ దిగాలని ఉందా?.. హైదరాబాద్ వాసులకు అద్భుత అవకాశం



హైదరాబాద్ : నెహ్రూ జూపార్క్‌ను సందర్శించే వారికి తీపి కబురు. త్వరలోనే తెల్ల పులితో సెల్ఫీ దిగొచ్చు. సందర్శకుల కోసం అత్యాధునిక టైగర్ గ్లాస్ ఎన్‌క్లోజర్ అందుబాటులోకి రానుంది. తర్వాత సింహాలు, పెద్దపులులకూ ఇలాంటి ఎన్‌క్లోజర్ ఏర్పాటు చేయనున్నారు. టన్నెల్ అక్వేరియం, ఏవియరీ, 9డీ డిజిటల్ సెంటర్ వంటి మరిన్ని కొత్త ప్రాజెక్టులతో జూ మరింత ఆకర్షణీయంగా మారనుంది. గ్లాస్ ఎన్‌క్లోజర్ అందుబాటులోకి వస్తే పులితో సరదాగా సెల్ఫీ దిగే ఛాన్స్ ఉంటుంది.పులిని కాసింత దూరం నుంచి చూడటానికే చాలా ధైర్యం కావాలి. దాని దగ్గరికి వెళ్లడమంటే ప్రాణాలతో చెలగాటమాడటమే. అలాంటిది పులితో సెల్ఫీ దిగడం గురించి ఊహించుకుంటే..! అమ్మబాబోయ్ అనిపిస్తుందా..? త్వరలోనే ఆ ఊహ నిజం కానుంది. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ సందర్శకులకు సరికొత్త అనుభూతులను పంచేందుకు సిద్ధమవుతోంది. అత్యాధునికమైన టైగర్ గ్లాస్ ఎన్‌క్లోజర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. దీని స్పందనను బట్టి సింహాలు, పెద్దపులుల కోసం కూడా ఇలాంటి అద్దాల గదులను నిర్మించాలని జూ పార్క్ అధికారులు యోచిస్తున్నారు. అంతేకాకుండా, సందర్శకుల ఆసక్తిని మరింత పెంచేందుకు పలు వినూత్న ప్రాజెక్టులపై దృష్టి సారించారు. అహ్మదాబాద్, చెన్నైలలో ఉన్న విధంగా ఒక ఎకరంలో అన్ని రకాల సముద్రపు చేపలతో టన్నెల్ అక్వేరియంను ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో (పీపీపీ) ఏర్పాటు చేయనున్నారు. దేశీయ, విదేశీ పక్షుల సందడి మధ్య తిరుగుతూ వాటికి ఆహారం అందించే అవకాశం కలిగించే ఏవియరీ కేంద్రాన్ని కూడా పీపీపీ విధానంలోనే నిర్మించనున్నారు. అలాగే, బొటానికల్ గార్డెన్‌లో ఉన్న తరహాలోనే జూ పార్క్‌లో 9డీ సిమ్యులేటర్‌తో 360 డిగ్రీల జంతు ప్రపంచాన్ని వీక్షించే డిజిటల్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.ప్రస్తుతం రోజుకు సగటున 30 వేల మంది సందర్శకులు వస్తున్న ఈ జూ పార్క్‌కు ఈ కొత్త ప్రాజెక్టులన్నీ పూర్తయితే సందర్శకుల సంఖ్య 50 వేలకు చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గుజరాత్‌లోని వన్‌తార వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంలో ఇప్పటికే గ్లాస్ ఎన్‌క్లోజర్ ఉండగా.. అదే తరహా అనుభూతిని హైదరాబాద్ సందర్శకులకు అందించాలనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకుంటున్నారు. ఈ గ్లాస్ ఎన్‌క్లోజర్ అందుబాటులోకి వస్తే ఎంచక్కా పులితో సెల్ఫీ దిగొచ్చు.హైదరాబాద్ నగరానికి మరో జూ పార్కు అవసరమని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ముచ్చర్లలో 200 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. బహదూర్‌పురలోని ప్రస్తుత జూ పార్కును పక్కనే ఉన్న మీరాలం చెరువు సుందరీకరణ పనులతో అనుసంధానం చేసి అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం రూ.1.5 కోట్లతో తెల్లపులి కోసం గ్లాస్ ఎన్‌క్లోజర్‌ను నిర్మిస్తున్నారు. పీపీపీ విధానంలో పర్యావరణంపై అవగాహన కల్పించే 9డీ వర్చువల్ సెంటర్, ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# మోదీ అమరావతి పర్యటన.. వారికి ప్రత్యేక ఆహ్వానం.. బొట్టుపెట్టి మరీ



అమరావతి : అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ మే 2న విచ్చేయనున్నారు. ఈ నేపథ్యంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి అనిత సభాస్థలిని పరిశీలించారు. 6 వేల మందితో భద్రత ఏర్పాటు చేసినట్లు అనిత తెలిపారు. రాజధాని రైతులను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆహ్వానించింది. వారికి ప్రత్యేక గ్యాలరీలు కేటాయించారు. మధ్యాహ్నం 3:25 గంటలకు ప్రధాని సచివాలయం హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. మరో రెండు రోజుల్లో అనగా మే 2న అమరావవతి రానున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఇప్పిటికే ప్రధాని సభ జరిగే ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించగా.. తాజాగా హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. ప్రధాని పర్యటన దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రత ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రధాని రాక సందర్భంగా 6 వేల మందితో భద్రత ఏర్పాటు చేసినట్లు మంత్రి అనిత వెల్లడించారు. అలానే మోదీ పర్యటన నేపథ్యంలో అమరావతి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఇక అమరావతి పనుల పునఃప్రారంభ సభకు రాజధాని రైతులను ప్రత్యేకంగా ఆహ్వానించింది ఏపీ ప్రభుత్వం. ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి మరీ సభకు హాజరు కావాల్సిందిగా కోరుతున్నారు.రాజధాని నిర్మాణం కోసం అమరావతి రైతులు.. వంశపారంపర్యంగా వచ్చిన భూములను త్యాగం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం వారిని తగిన రీతిలో గౌరవిస్తోంది. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్న అమరావతి రైతులకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రధాని మోదీ పాల్గొనే సభకు కుటుంబ సమేతంగా హాజరుకావాలంటూ.. సీఆర్డీఏ సిబ్బంది.. అమరావతికి భూములిచ్చిన రైతుల ఇంటికెళ్లి మరీ ప్రత్యేక ఆహ్వాన పత్రికలు అందజేస్తున్నారు. ఈ పత్రికలపై 'అమరావతి రైతు' అని ముద్రించారు. సభలో పాటించాల్సిన సూచనలు, నియమాల గురించి అందులో పేర్కొన్నారు.సభకు హాజరయ్యే రైతులు.. మధ్యాహ్నం 2 గంటల్లోపు సభా స్థలికి వచ్చి వారికి కేటాయించిన స్థానాల్లో కూర్చోవాలని, పత్రికతో పాటు తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కార్డునూ తీసుకురావాలని సీఆర్డీఏ సిబ్బంది పేర్కొన్నారు. మంగళవారం రాజధాని గ్రామాల్లో ఈ ఆహ్వాన పత్రికల పంపిణీ చేపట్టారు. పలుచోట్ల బొట్టు పెట్టి మరీ రైతులను ఆహ్వానిస్తున్నారు. సోమవారం ఉండవల్లిలోని సీఎం నివాసంలో రైతులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించారు. రైతులు కుటుంబంతో సహా సభకు హాజరు కావాలని చంద్రబాబు కోరారు. సభా వేదిక వద్ద కూడా రైతుల కోసం ప్రత్యేకంగా 3 గ్యాలరీలు కేటాయించారు.

మోదీ అమరావతి పర్యటన వివరాలు:

2వ తేదీ మధ్యాహ్నం 3:25 గంటలకు ప్రధాని మోదీ సచివాలయం హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.

3:32కు మోదీ వేదికపైకి వస్తారు.

3:50కి అమరావతి పనులకు సంబంధించి 11 నిమిషాల వీడియోను వీక్షిస్తారు.

4:05 గంటల నుంచి 40 నిమిషాలపాటు ప్రధాని మోదీ ప్రసంగిస్తారు.

ఆ తర్వాత 4:45 గంటలకు మోదీ గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరతారు.

# చార్ ధామ్ యాత్ర ప్రారంభం.. తెరుచుకున్న యమునోత్రి ఆలయ ద్వారాలు..



న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌లో బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఉత్తర్‌కాశీ జిల్లాలోని గంగోత్రి, యమునోత్రి ఆలయ ద్వారాలను వేద మంత్రాల నడుమ తెరిచారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ యాత్ర సనాతన ధర్మం భక్తి, విశ్వాసం, ఆధ్యాత్మిక భావోద్వేగాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. కేదార్‌నాథ్ శుక్రవారం, బద్రీనాథ్ ఆదివారం తెరుచుకోనున్నాయి.ఉత్తరకాశి జిల్లాలోని గంగోత్రి, యమునోత్రి ధామ్ ద్వారాలు తెరవడంతో చార్ ధామ్ యాత్ర ప్రారంభమవుతుంది. ముఖ్బా గ్రామంలో ఆరు నెలల శీతాకాలం తర్వాత, గంగాదేవి పల్లకీని నిన్న గంగోత్రి ధామ్‌కు పంపారు. నిన్న రాత్రి భైరవఘాటిలోని భైరవ ఆలయంలో విశ్రాంతి కోసం పల్లకీ ఆగింది. ఈరోజు పల్లకీ ప్రయాణం భైరవఘాటి నుండి గంగోత్రి వరకు కొనసాగుతుందని, అక్కడ ఉదయం 10:30 గంటలకు సాంప్రదాయ ప్రార్థనలు, వేద మంత్రాలతో ఆలయ ద్వారాలు తెరవబడతాయని తీర్థ పురోహిత్ రాజేష్ సెమ్వాల్ తెలిపారు.మరోవైపు, మా యమున పల్లకీ ఈ ఉదయం ఖర్సాలిలోని తన శీతాకాల నివాసం నుండి యమునోత్రి ధామ్‌కు బయలుదేరుతుంది. అక్కడ భక్తుల కోసం ఆలయ ద్వారాలు ఉదయం 11:55 గంటలకు తెరవబడతాయి. కేదార్‌నాథ్ ధామ్ ద్వారాలు శుక్రవారం తెరుచుకుంటాయి. బద్రీనాథ్ ధామ్ ద్వారాలు ఆదివారం తెరుచుకుంటాయి.

# తెలంగాణలో కొత్త రైల్వే లైన్లు.. ఈ మార్గాల్లోనే, పూర్తయిన సర్వే



హైదరాబాద్: తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే కొత్తగా రైల్వే లైన్లు నిర్మించేందుకు సిద్ధమైంది. అత్యంత రద్దీగా ఉండే సికింద్రాబాద్-కాజీపేట మార్గంలో రెండు అదనపు లైన్ల నిర్మాణానికి తాజాగా తుది సర్వే పూర్తయింది. రూ.2,837 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు పూర్తయితే రద్దీ తగ్గి రైళ్ల రాకపోకలు వేగవంతమవుతాయి. ప్రస్తుతం ఈ మార్గంలో ట్రాక్ కెపాసిటీ 128 శాతానికి చేరింది.తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. రాష్ట్రంలో ముఖ్యమైన రైల్వే లైన్ల అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయి. కొత్త లైన్ల నిర్మాణం, ఉన్న లైన్ల ఆధునీకరణ, విద్యుద్దీకరణ వంటి పనుల ద్వారా తెలంగాణలో రైలు ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా మార్చడానికి కేంద్రం కృషి చేస్తోంది. రాష్ట్రంలో అత్యంత రద్దీగా ఉండే సికింద్రాబాద్- కాజీపేట రైల్వే మార్గంలో ప్రయాణికుల సౌకర్యాన్ని పెంచడానికి, సరుకు రవాణాను సులభతరం చేయడానికి విస్తరణ పనులు చేపట్టనున్నారు.ప్రస్తుతం ఘట్‌కేసర్ నుంచి కాజీపేట వరకు 110.46 కిలోమీటర్ల మేర కేవలం రెండు రైల్వే లైన్లు మాత్రమే ఉన్నాయి. ఈ మార్గంలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని.. మరో రెండు అదనపు రైల్వే లైన్ల నిర్మాణానికి సంబంధించిన తుది సర్వేను దక్షిణ మధ్య రైల్వే విజయవంతంగా పూర్తి చేసింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ద.మ.రైల్వే ఇటీవల రైల్వే బోర్డుకు సమర్పించింది. ఈ కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి దాదాపు రూ.2,837 కోట్ల వ్యయం అవుతుంది. రైల్వే బోర్డు ఆమోదం తెలిపిన వెంటనే ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చనుంది. ఆమోదం తర్వాత నాలుగేళ్లలో ఈ నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంది.దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రధాన కేంద్రమైన సికింద్రాబాద్ నుండి దేశ రాజధాని ఢిల్లీతో పాటు చండీగఢ్, వారణాసి, ప్రయాగ్‌రాజ్, లఖ్‌నవూ వంటి ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లడానికి కాజీపేట మీదుగా ప్రయాణించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, సికింద్రాబాద్ నుండి విజయవాడ, విశాఖపట్నం, కోల్‌కతాలకు వెళ్లే అనేక రైళ్లకు కూడా కాజీపేట మెయిన్ కనెక్టింగ్ రూట్‌గా ఉంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణికుల రైళ్లతో పాటు గూడ్స్ ట్రైన్ల రాకపోకలు అధికంగా ఉండటంతో తీవ్రమైన రద్దీ ఏర్పడుతోంది.వాస్తవానికి, ఒక రైల్వే సెక్షన్ ట్రాక్ కెపాసిటీ వినియోగం 100 శాతం లోపు ఉండాలి, కానీ ఈ ప్రత్యేకమైన మార్గంలో అది 128 శాతానికి చేరుకుంది. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి, ఘట్‌కేసర్-కాజీపేట మధ్య మూడవ, నాల్గవ రైల్వే లైన్ల నిర్మాణం పరిష్కారంగా రైల్వేశాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ అదనపు లైన్ల నిర్మాణం పూర్తయితే.. రైళ్ల రాకపోకలు మరింత వేగం కానున్నాయి. సమయపాలన సైతం మెరుగుపడుతుంది. ముఖ్యంగా, గూడ్స్ ట్రైన్ల కోసం ప్రత్యేక మార్గం అందుబాటులోకి వస్తే.. సరుకు రవాణా సులభంగా సాగుతుంది.ప్రస్తుతం, సికింద్రాబాద్ నుండి ఘట్‌కేసర్ వరకు రైల్వే ట్రాక్ నాలుగు లైన్లతో ఉంది. దీనికి కొనసాగింపుగా.. యాదాద్రి ఎంఎంటీఎస్ ప్రాజెక్టులో భాగంగా ఘట్‌కేసర్-రాయగిరి మధ్య మూడవ లైన్‌కు ఇప్పటికే ఆమోదం లభించింది. ఇప్పుడు, ఘట్‌కేసర్-రాయగిరి మధ్య నాల్గవ లైన్‌ను, రాయగిరి నుండి కాజీపేట వరకు 3, 4 లైన్లను నిర్మించాలని ప్రతిపాదించారు.

# పోక్సో కేసులో కోర్టు సినిమా స్టైల్‌లో వాదోపవాదనలు.. క్లైమాక్స్‌లో సంచలన తీర్పు..!




అమరావతి : ఇద్దరికీ ఒకే శిక్ష.. తప్పు చేసిన యువకుడికి న్యాయస్థానం మరణించే వరకు కఠిన కారాగార శిక్ష విధిస్తే.. తెలియక చేసిన తప్పుకు అయిన వారికి దూరమై, ఎలా బ్రతకాలో తెలియక క్షణక్షణం, భయం భయంగా కంటి మీద కునుకు లేకుండా కాలం గడుపుతూ శిక్ష అనుభవిస్తుంది ఓ చిన్నారి. క్షణిక ఆకర్షణకి చిద్రమవుతున్న ఎందరో చిన్నారుల జీవితాలు ఇప్పుడు హృదయవిధారంగా మారుతున్నాయి. విజయనగరం జిల్లాలో నెలకొన్న ఓ ఘటన అందరినీ కలిచివేస్తుంది. తనను సంరక్షించే తల్లిద్రండులు లేక విజయనగరం జిల్లా బాలాజీ నగర్ లోని తన సమీప బంధువుల ఇంట్లో నివాసముంటుంది. అక్కడ నుండి పట్టణంలోనే ఓ టైప్ సెంటర్ కి వెళ్లి టైప్ నేర్చుకుంటుంది ఆ చిన్నారి.అయితే అదే కోచింగ్ సెంటర్ లో టైప్ నేర్చుకునేందుకు నలం శివకుమార్ అనే ఓ యువకుడు కూడా జాయిన్ అయ్యాడు. తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరం కు చెందిన 29 ఏళ్ల శివకుమార్ హోటల్ మేనేజ్మెంట్ కోర్స్ నేర్చుకునేందుకు విజయనగరం వచ్చి ఉంటున్నాడు. కొద్దిరోజుల తర్వాత టైప్ సెంటర్ లో ఇద్దరి మధ్య మాటా మాట కలిసి పరిచయం పెరిగింది. ఆ పరిచయంతో నేను నిన్ను పెళ్లి చేసుకుంటానని, తనతో ఉంటే జీవితం బాగుంటుందని నమ్మబలికాడు. తాను హోటల్ మేనేజ్మెంట్ కోర్స్ పూర్తి అయిన తర్వాత ఒక పెద్ద హోటల్ బిజినెస్ చేస్తానని, ఇద్దరం పెళ్లి చేసుకొని హ్యాపీగా సెటిలైపోవచ్చని రంగుల ప్రపంచాన్ని చూపించాడు. జీవితం అంటే తెలియని చిన్నారి శివకుమార్ మాయమాటలు నమ్మింది. తల్లిదండ్రులు లేని తనకు శివకుమారే సర్వస్వం అని భావించింది. అలా నమ్మిన బాలికతో విశాఖపట్నం, రాజమండ్రి, హైదరాబాద్ వంటి అనేక ప్రాంతాలు తీసుకువెళ్లి పలు టూరిస్ట్ స్పాట్ లు చూపించి కొత్త లోకాన్ని పరిచయం చేశాడు. ఆ సమయంలోనే ఆ చిన్నారి పై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో చిన్నారి గర్భం దాల్చింది. అనంతరం గర్భం తొలగించేందుకు చిన్నారిపై అనేక రకాల ప్రయోగాలు చేశాడు.అయినప్పటికీ గర్భం తొలగించడానికి కుదరలేదు. దీంతో హైదరాబాద్ తీసుకువెళ్లి ఒక ప్రవేట్ హాస్పిటల్ డాక్టర్ ను సంప్రదించి చిన్నారికి అబార్షన్ చేయాలని కోరాడు. అందుకు డాక్టర్ లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పడంతో ఆ చిన్నారిని అక్కడే వదిలి పరారయ్యాడు. బాలిక చేసేదిలేక తిరిగి విజయనగరంలోనే బంధువుల ఇంటికి వచ్చి జరిగిన విషయాన్ని తెలియజేసింది. వెంటనే బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయటానికి సిద్ధమయ్యారు. అయితే బాలిక మాత్రం అందుకు ససేమేరా అని చెప్పింది. శివకుమార్ వస్తాడు, నన్ను తీసుకెళ్తాడు, అతని పై ఎలాంటి పోలీస్ కేసు పెట్టొద్దని కోరింది. దీంతో చేసేదిలేక బంధువులు కూడా సైలెంట్ అయిపోయారు. ఈ క్రమంలోనే మైనర్ బాలికకు ఓ బాబు పుట్టాడు.

# అదరగొట్టిన ప్రియాంక.. కళ్లు చెదిరే ప్యాకేజీతో అమెజాన్‌లో జాబ్.. లక్షల్లో కాదు, కోట్లలో..!



హైదరాబాద్: హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని కారుమూరు ప్రియాంక రెడ్డి అమెజాన్‌లో రికార్డు స్థాయి ?1.4 కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగం సంపాదించారు. ఆమె విద్యా ప్రదర్శన, సాంకేతిక నైపుణ్యాలతో ఈ విజయం సాధించింది. ప్రియాంక విజయం గీతం విద్యాసంస్థకు, తెలంగాణ రాష్ట్రానికి గర్వకా రణమని కళాశాల యాజమాన్యం తెలిపింది.హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్‌ఈ) విద్యార్థిని కారుమూరు ప్రియాంక రెడ్డి క్యాంపస్ రిక్రూట్‌మెంట్లలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. అంతర్జాతీయంగా పేరుగాంచిన టెక్ దిగ్గజం అమెజాన్‌లో రికార్డు స్థాయి వార్షిక వేతనంతో ప్రియాంక రెడడ్ ఉద్యోగం సాధించారు. ప్రియాంక రెడ్డికి అమెజాన్ సంస్థ ఏకంగా ?1.4 కోట్ల (?14 మిలియన్లు) అత్యధిక గరిష్ఠ వార్షిక వేతనాన్ని ఆఫర్ చేయటం గమనార్హం.గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో సీఎస్‌ఈ చివరి సంవత్సరం చదువుతున్న ప్రియాంక రెడ్డి తన అద్భుతమైన విద్యా ప్రదర్శన, సాంకేతిక నైపుణ్యాలతో అమెజాన్ నియామక ప్రక్రియలో విజయం సాధించారు. ఈ అత్యున్నత వేతనంతో ఆమె ఎంపిక కావడం గీతం విద్యాసంస్థకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం.ప్రియాంక రెడ్డి సాధించిన ఈ అపూర్వ విజయాన్ని గీతం విద్యాసంస్థల వ్యవస్థాపకులు, అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి, వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధిక్ అభినందించారు. ఆమె అంకితభావం, కృషి, ప్రతిభ వల్లే ఈ అరుదైన విజయం సాధ్యమైందని వారు కొనియాడారు. ప్రియాంక రెడ్డి విజయం ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణ కలిగిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.తన కెరీర్‌ను తీర్చిదిద్దడంలో గీతం విద్యాసంస్థ కీలక పాత్ర పోషించిందని అమెజాన్‌లో రూ.1.4 కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించిన కారుమూరు ప్రియాంక రెడ్డి తెలిపారు. "ఈ సంస్థ అత్యాధునిక ప్రయోగశాలలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పూర్తిగా అమర్చిన నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్ (కేఆర్‌సీ) వంటి వాటిని అందుబాటులోకి తెచ్చింది. ఇవన్నీ తన అభ్యాస అనుభవాన్ని ఎంతో మెరుగుపరిచాయి." అని ఆమె తెలిపారు.సమగ్రమైన కోడింగ్ శిక్షణ, మాక్ ఇంటర్వ్యూ సాధనాలు తన కోడింగ్, ఇంటర్వ్యూ తయారీకి ఎంతగానో ఉపయోగపడ్డాయని ప్రియాంక రెడ్డి తెలిపారు. తన ఫ్యాకల్టీ సభ్యులు, తన క్యాప్‌స్టోన్ ప్రాజెక్ట్ గైడ్‌కు ప్రియాంక కృతజ్ఞతలు తెలిపారు. వారి మార్గదర్శకత్వం సరైన కెరీర్ మార్గాన్ని ఎంచుకోవడంలో కీలకమైందని ప్రియాంక రెడ్డి పేర్కొన్నారు.తన కలల ఉద్యోగాన్ని సాధించడంలో నిరంతరం సహాయం చేసిన కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ)కి ప్రియాంక ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గీతం హైదరాబాద్ విద్యార్థిని కారుమూరు ప్రియాంక రెడ్డి క్యాంపస్ నియామకాల్లో అమెజాన్ నుంచి కోటి రూపాయలకు పైగా ప్యాకేజీని సొంతం చేసుకో వడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. తమ కూతురు సాధించిన ఈ ఉద్యోగానికి ప్రియాంక రెడ్డి తల్లిదండ్రులు సైతం సంతోషం వ్యక్తం చేశారు.ప్రియాంక రెడ్డి సాధించిన ఈ విజ యం హైదరాబాద్‌లోని ఇతర ఇంజినీరింగ్ కళాశాలల విద్యా ర్థులకు కూడా ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థిని ఒకరు ఇంతటి భారీ వేతనంతో అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగం పొందడం ఆ కళాశాల స్థాయిని మరింతగా పెంచుతుంది.

# Kupwara, Akhnoor Witness Fresh Firing as Pak Violates Ceasefire For 5th Night; Indian Army Responds Firmly



For the fifth consecutive night, Pakistani forces engaged in unprovoked small arms firing along the Line of Control (LoC) in Jammu and Kashmir, targeting areas near Kupwara, Baramulla, and Akhnoor. Indian Army officials confirmed that their troops responded "in a measured and effective manner" to the latest provocation.The incident occurred during the night of April 28-29, further escalating tensions between the two nuclear-armed neighbours in the aftermath of the devastating terror attack in Pahalgam, which resulted in the deaths of 26 individuals, including a Nepali national.Kupwara Akhnoor Witness Fresh Firing as Pakistan Violates Ceasefire for Fifth Consecutive Day Along LoC"During the night of 28-29 April 2025, Pakistan's Army initiated unprovoked small arms fire across the LoC opposite the Kupwara and Baramulla districts, as well as the Akhnoor sector," the Indian Army said in a statement. "Our forces responded proportionately and effectively."This marks the fifth straight night of firing from Pakistan's side since Thursday, with no reported casualties so far.In response to the Pahalgam massacre, India last week announced strong diplomatic and strategic measures against Pakistan. These included suspending the long-standing Indus Waters Treaty, shutting down the Attari border crossing, and expelling Pakistani military officials posted in India.Pakistan, reacting to India's actions, warned of withdrawing from all bilateral agreements, including the Simla Agreement that underpins the Line of Control's legitimacy.Meanwhile, at the United Nations, India mounted a sharp diplomatic offensive against Pakistan. Ambassador Yojna Patel, India's Deputy Permanent Representative, cited a recent televised interview in which Pakistan's Defence Minister, Khawaja Asif, openly acknowledged Pakistan's history of supporting and financing terrorist outfits. Speaking during the launch of the Victims of Terrorism Association Network (VOTAN) at the UN, Patel stressed that Asif's confession was "no surprise" to the international community and exposed Pakistan as a "rogue state" responsible for fueling terrorism across the world.Highlighting Asif's remarks, Patel said, "The global community can no longer afford to overlook Pakistan's admitted involvement in training and supporting terror groups."As the situation rem ains tense, calls for de-escalation have been issued by several global powers, including the United States and China.

# Delhi Police Files New Case Against Manish Sisodia, Satyendra Jain In Rs 2,000 Crore Classroom Scam

The Anti-Corruption Branch (ACB) has lodged a case against Aam Aadmi Party (AAP) leaders and former Delhi ministers Manish Sisodia and Satyendar Jain over alleged corruption in the construction of classrooms in the national capital.The scam is pegged at around Rs 2,000 crore related to the construction of 12,748 classrooms and associated buildings when the AAP government ruled between 2015 and 2025."A massive scam to the tune of Rs. 2,000 crores was unearthed in the construction of 12,748 classrooms/buildings during the regime of AAP in Delhi. Significant deviations and cost escalations were observed, and not a single work was completed within the prescribed period. Consultant and Architect appointed without following due procedure, and cost escalations were carried out through him. Case registered after receiving permission u/s 17-A POC Act from the competent authority," ANI quoted the Anti-Corruption Bureau's statement in a tweet.The agency has said that the complaints were filed by BJP Delhi Pradesh Spokesperson Harish Khurana, MLA Kapil Mishra, Neelkanth Bakshi from Media Relations Department, BJP. "12,748 school classrooms at an expenditure of Rs. 2,892 crore. The lump sum cost for constructing one school room, as per the awarded tenders, is approximately Rs. 24.86 lakh per room, whereas such rooms could ordinarily be constructed in Delhi for around Rs. 5 lakh per room," the Anti-Corruption Branch added.

# Maharashtra's EV Policy 2025: 100% Toll Waiver On Expressways, Up To 15% Discount On Vehicles

In a major step towards promoting green transport, the Maharashtra government has announced a complete toll waiver for all four-wheeler electric passenger vehicles and buses. As per a mid-day report, this toll exemption will apply on the Mumbai-Pune Expressway, Atal Setu, and the Samruddhi Mahamarg. Additionally, electric vehicles will get a 50 per cent discount on toll charges on other state and national highways managed by the state's Public Works Department (PWD).This decision is part of the newly approved Maharashtra Electric Vehicle Policy, 2025, which was cleared by the state cabinet on Tuesday.To encourage more people to buy and use electric vehicles (EVs), the government has also exempted EVs sold and registered in the state from motor vehicle tax and registration or renewal fees. Buyers will receive financial incentives, including discounts on the purchase of new EVs until the year 2030.According to a statement from Chief Minister Devendra Fadnavis' office, those buying electric two-wheelers, three-wheelers, and four-wheeler non-transport vehicles, as well as electric buses, will get a 10 per cent discount on the original price. In addition, electric three-wheeler cargo vehicles, transport four-wheelers, light cargo vehicles, and even electric tractors and combine harvesters will receive a 15 per cent discount.CM Fadnavis said, "Manufacturing and consumption will get a boost due to this concession and subsidies." He also announced that the policy will stay in effect till 2030, and the government has made a financial provision of Rs 1,993 crore for the next five years to support this initiative.To solve the problem of EV charging, the government has promised to set up charging stations every 25 kilometres on state and national highways. This move aims to make long-distance travel by electric vehicles more convenient and reliable.The policy is expected to reduce pollution, support the growth of the EV industry, and help the state move towards a cleaner and greener future.

# President Murmu Appoints Justice BR Gavai As Next Chief Justice Of India



President Droupadi Murmu on Tuesday approved Justice Bhushan Ramkrishna Gavai aka BR Gavai's name to be next Chief Justice of India (CJI). Justice BR Gavai take CJI's oath on May 14, 2025. This announcement was shared by Union Law Minister Arjun Ram Meghwal on X, a social media platform. Meghwal's post detailed that, under the powers granted by the Constitution of India, Justice Gavai has been selected to lead the Supreme Court of India starting from mid-May 2025."In exercise of the powers conferred by the Constitution of India is pleased to appoint Shri Justice Bhushan Ramkrishna Gavai, Judge of the Supreme Court of India as the Chief Justice of India with effect from 14th May, 2025," stated Meghwal in his social media update on April 29, 2025. This appointment marks the beginning of Justice Gavai's tenure as the 52nd Chief Justice of India, succeeding CJI Sanjiv Khanna.Justice Gavai will helm the judiciary's highest office in India for approximately six months until his retirement on November 23, 2025. His short tenure as the Chief Justice of India will be significant, considering his extensive legal background and the impactful decisions he has been a part of during his time at the Supreme Court.Justice BR Gavai's legal career is marked by a distinguished journey that began in Amravati, where he was born on November 24, 1960. He took up the mantle of law by joining the bar on March 16, 1985. Initially, he practiced independently at the Bombay High Court for three years starting from 1987. Subsequently, he focused his practice mainly at the Nagpur Bench of the Bombay High Court after 1990. Here, he served in various capacities including Standing Counsel for several municipal corporations and universities.On May 24, 2019, Justice Gavai's legal acumen led to his elevation as a Judge of the Supreme Court of India. Prior to this, he had been appointed as an Additional Judge of the High Court on November 14, 2003, and was made a permanent Judge of the Bombay High Court on November 12, 2005.

# Karnataka Beer Price Hike: All Brands Affected, Here's How Much More You'll Pay



Karnataka Beer Price Hike: Beer lovers in Karnataka will soon have to shell out more, with the state government raising the tax on all types of beer to 205% of the manufacturing cost - up from the earlier 195%. The draft rules also include a 10% increase in the Additional Excise Duty (AED).As a result, prices of premium and imported beers could go up by around ?10 per bottle, depending on production costs. For regular and budget brands, the hike is expected to be under ?5 per bottle. The exact increase will vary based on the brand.Until now, Karnataka followed a dual tax model, where cheaper beer was taxed at a flat ?130 per litre, and other varieties faced a percentage-based rate. This system has now been replaced by a uniform 205% tax for all beer brands, regardless of category.The government says this change is intended to simplify the tax structure. However, this is the third time in three years that beer taxes have gone up.In July 2023, the Congress-led government raised the AED from 175% to 185%. Another hike came into effect in January 2025, increasing it further to 195% or ?130 per bulk litre, whichever was higher.The base excise duty was also revised earlier this year. Instead of a flat rate, a tier-based system was introduced based on alcohol content - ?12 per litre for beers with up to 5% alcohol by volume (ABV), and ?20 for beers with 5-8% ABV.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# India-Pakistan Tensions Escalate: PM Holds High-Level Security Meet for Second Time



Amid heightened tensions with Pakistan following the deadly terror attack in Pahalgam, Prime Minister Narendra Modi is chairing the second meeting of the Cabinet Committee on Security (CCS) at his residence. Defence Minister Rajnath Singh and Home Minister Amit Shah are in attendance. The CCS is India's top decision-making body on national security issues.Later in the day, the Prime Minister is also scheduled to chair a meeting of the Cabinet Committee on Political Affairs (CCPA), often dubbed the "super cabinet" due to its significant influence on political and economic policy matters.These developments come a day after a high-level review meeting was held at the Prime Minister's residence, nearly a week after 26 people, mostly tourists, were killed in a terror attack in Jammu and Kashmir's Pahalgam.According to government sources cited by India Today TV, during Tuesday's meeting, PM Modi gave the Indian Armed Forces "complete operational freedom" to respond to the attack.The CCPA has historically met during crucial national crises. In February 2019, following the Pulwama terror attack, the committee convened to review the security situation. That meeting was followed by the Indian Air Force's Balakot air strikes inside Pakistan on February 26, 2019.The current CCPA includes key cabinet ministers such as Defence Minister Rajnath Singh, Home Minister Amit Shah, Finance Minister Nirmala Sitharaman, Road Transport Minister Nitin Gadkari, Commerce Minister Piyush Goyal, and is chaired by PM Modi.This morning's CCS meeting marks the second such gathering since the Pahalgam incident. The first CCS meeting, held a day after the attack, saw India announce a range of retaliatory measures against Pakistan. These included a diplomatic downgrade, closure of key border routes, suspension of the Indus Waters Treaty, and the expulsion of Pakistani military officials from their High Commission in New Delhi.

## How a Mysuru Army Officer's Presence of Mind Foils Terror Plan, Saves 40 Tourists in Pahalgam Terror Attack



In the haunting aftermath of the Pahalgam terror attack that claimed the lives of 27 tourists in Baisaran Meadow, remarkable tales of courage and survival are emerging. One of these stories centers around an Indian Army officer from Mysuru, Karnataka, whose swift actions saved nearly 40 lives.Prasanna Kumar Bhat, the officer's brother, took to X (formerly Twitter) to share how their family escaped the tragedy by mere minutes. He highlighted their survival, attributing it to a combination of luck, divine grace, and his brother's composure under pressure.On the day of the attack, Prasanna arrived in Pahalgam with his wife, brother, and sister-in-law at about 12:30 PM, embarking on a pony ride to Baisaran Meadow. After enjoying some kawa at a local stall, the group decided to take an impromptu stroll around 2 PM-an innocent choice that ultimately saved their lives."Just 25 minutes later, a mere 400 meters from where we were standing, gunfire erupted. Terrorists had begun their vicious assault," Prasanna recounted. His brother, a senior Army officer who has chosen to remain unnamed, immediately recognized the chaos for what it was-a terrorist attack."There was pandemonium. The meadow is enclosed on all sides, and people were rushing towards the main entrance-directly into the line of fire," he noted.As terror surrounded them and a gunman drew closer, the officer sprang into action. He quickly gathered around 35-40 frightened tourists, fashioned a makeshift opening in the fence using a pipe, and guided them through it toward a nearby stream, moving them away from the danger.Despite struggling with poor mobile service, he managed to notify the local Army unit and the headquarters in Srinagar. Within 40 minutes, helicopters and rescue vehicles arrived to safely extract the group.Prasanna's heartfelt account of his brother's heroism is resonating widely online, with many praising the officer as a quiet hero who transformed a day destined for tragedy into one of survival.

# 10 Lakh Reward: Revanth Reddy Going All Out For Gaddar Award



It is already known that the prestigious announcement from the Telangana government regarding the presentation of Gaddar Award is a topic of discussion. Chief minister Revanth Reddy had confirmed that the award presentation ceremony will be happening this June and now we have an interesting update on this.If we dig deep into this story, back in 2013, the last Andhra Pradesh State Film Awards ceremony held in Hyder abad honored films released in 2011. Sri Rama Rajyam was awarded Best Film, with the producer receiving ?75,000 and the director ?30,000.However, the recently launched Gaddar Telangana Film Awards have significantly raised the bar, granting ?10 lakh to the Best Film's producer and ?7 lakh to the director.This marks a notable enhancement in the prestige and recognition of the awards. Telangana Chief Minister Revanth Reddy has expressed his commitment to elevating these awards to be on par with or even surpass the National Film Awards in terms of monetary rewards and stature.The upcoming awards ceremony, which will honor films released during the 2024 calendar year, is scheduled to take place in a grand manner on June 14 at HICC, Hyderabad. This initiative reflects the state's growing support and encouragement for its film industry.While the previous cash reward for the prestigious Nandi award ?75,000. The situation is completely different now under the Revanth Reddy government. The reward is much bigger now, and it is evident that the chief minister is going out with the same.

# Pakistani Minister Says Hindu Blood In River: What Pawan Kalyan Replied?




It is known that Andhra Pradesh deputy chief minister Pawan Kalyan has a very strong mindset when it comes to nationalist expressions. He had always been advocating for nationalism and the desire to do something for the country at his own capacity. This got alleviated further in view of the ongoing conflict between India and Pakistan.Pakistani ministers and public representatives are known for their tall statements while they obviously lack in action and military grade moment. This was seen recently in the case of former Pakistani MP Bilawal Bhutto who said either Sindh water or the blood of Hindus will flow in the Indus River.This was a deeply regressive and provocative statement from the Pakistani public representative and this was brought up in front of deputy chief minister Pawan Kalyan. And as expected Kalyan, who has a strong nationalist and patriotic personality, had an equally daring response."This Pakistani minister Bhutto must make note of the fact that India had defeated Pakistan in three war till now. Maybe he needs to be shown the footage of these wars. If need be, every Indian will turn into a soldier and fight for their country. Yes, we are ready to let our blood flow in the Indus river if that is what our country needs." Kalyan stated .Usually, politicians refrain from making political commentary on international affairs, but considering the kind of enigmatic personality of Pawan Kalyan, he had no apprehension in reacting to the same. He gave a strong verbal recourse to the Pakistani minister on this matter.










# వారి వల్లే గెలిచే మ్యాచ్‌లో ఓడాం: అక్షర్ పటేల్



తమ బ్యాటర్ల వైఫల్యంతోనే గెలిచే మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ అన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ఢిల్లీ 14 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన అక్షర్ పటేల్.. పవర్ ప్లేలో రాణించకపోవడం విజయవకాశాలను దెబ్బతీసిందన్నాడు. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై తమ బ్యాటర్లు తేలిపోయారని చెప్పాడు.'పవర్ ప్లేలో మేం సరిగ్గా లేదు. మా బ్యాటింగ్ కూడా సరిగ్గా లేదు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్నా.. మేం చాలా తేలిగ్గా వికెట్లు కోల్పోయాం. ఇలాంటి పిచ్‌లపై పవర్‌ప్లేలో మెరుగ్గా రాణించడం కీలకం. మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. కానీ, బ్యాటింగ్ వైఫల్యం మా ఓటమిని శాసించింది. బౌలింగ్‌లోనూ 15-20 పరుగులు అదనంగా ఇచ్చాం. ఈ మ్యాచ్ సానుకూలాంశం ఏంటంటే.. పవర్ ప్లే తర్వాత కేకేఆర్ భారీ స్కోర్ చేయకుండా అడ్డుకున్నాం. బ్యాటింగ్‌లో ఇద్దరు ముగ్గురు బ్యాటర్లు రాణించి ఉంటే మ్యాచ్ మరింత ఉత్కంఠగా మారేది. విప్రజ్ బ్యాటింగ్ చేసే సమయంలో గెలుస్తామనే ఆశలు కలిగాయి. అషుతోష్ శర్మ రాణించి ఉంటే.. మా తొలి మ్యాచ్ తరహా ఫలితం పునరావృతమయ్యేది.ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు నా వేలికి గాయమైంది. బంతిని ఆపే ప్రయత్నంలో ప్రాక్టీస్ పిచ్‌పై డైవ్ కొట్టడంతో చర్మం ఊడిపోయింది. బ్యాటింగ్ చేసేటప్పుడు బ్యాట్ హ్యాండిల్ ఆ ప్రదేశానికి తగలడంతో తీవ్ర నొప్పి వచ్చింది. మా తదుపరి మ్యాచ్‌కు 3-4 రోజుల విరామం ఉంది. ఆ మ్యాచ్‌లోపు కోలుకుంటానని ఆశిస్తున్నా.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 204 పరుగుల భారీ స్కోర్ చేసింది. అంగ్‌క్రిష్ రఘువంశీ(32 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 44), రింకూ సింగ్(25 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 36) రాణించారు. ఢిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు తీయగా.. విప్రజ్ నిగమ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు పడగొట్టారు.అనంతరం ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. ఫాఫ్ డుప్లెసిస్(45 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62), అక్షర్ పటేల్(23 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43) రాణించినా ఆ జట్టుకు ఆశించిన ఫలితం దక్కలేదు. కేకేఆర్ బౌలర్లలో సునీల్ నరైన్ మూడు వికెట్లతో ఢిల్లీ పతనాన్ని శాసించాడు. వరుణ్ చక్రవర్తి(2/39) రెండు వికెట్లు తీయగా..అనుకూల్ రాయ్, వైభవ్ అరోరా చెరో వికెట్ తీసారు.

# రహానెకు గాయం - ఇప్పుడు అతడి పరిస్థితి ఎలా ఉందంటే?

ఐపీఎల్ 2025లో భాగంగా జరిగిన తాజా కీలక మ్యాచులో కోల్‌కతా నైట్‌రైడర్స్ విజయం సాధించింది. 14 పరుగుల తేడాతో దిల్లీ క్యాపిటల్స్ పై గెలుపొందింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచి ప్లే ఆఫ్స్ ఆశలు సజీవం చేసుకుంది. అయితే విజయోత్సాహంలో ఉన్న కేకేఆర్ కు భారీ ఎదురుదెబ్బ తగలింది! ఆ జట్టు కెప్టెన్ రహానెకు గాయమైంది.దిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచులోనే రహానెకు దెబ్బ తగిలింది. బంతిని ఆపే ప్రయత్నంలో అతడి చేతికి దెబ్బ తాకింది. 12వ ఓవర్ మొదటి బంతికి ఈ సంఘటన చోటు చేసుకుంది. దిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ ఫాఫ్ డుప్లెసిస్ కు యాండ్రూ రసెల్ హాఫ్ వోలీ ఔట్ సైడ్ మీదుగా బంతిని సంధించాడు. దాన్ని ఫాఫ్ డుప్లెసిస్ ముందుకొచ్చి ఎక్స్ ట్రా కవర్ మీదుగా బాదాడు. ఆ బంతినే రహానె ఆపేందుకు ప్రయత్నించాడు. కానీ బాల్ అతడి చేతి వేలికి బలంగా తాకి రక్తం వచ్చింది. బంతి తగలగానే అతడు నొప్పితో విలవిలలాడాడు.దీంతో వెంటనే మైదానంలోకి ఫిజియోలు వచ్చి రహానెను బయటకు తీసుకెళ్లారు. ఆ వెంటనే నరైన్ బాధ్యత తీసుకుని మ్యాచును ముందుకు తీసుకెళ్లాడు. తన(27, 3/29) ఆల్‌రౌండ్ ప్రదర్శన చేయడంతో మ్యాచును మలుపు తిప్పి జట్టుకు విజయాన్నందించాడు. దిల్లీ క్యాపిటల్స్ పై ఒత్తిడి తీసుకొచ్చి కేకేఆర్ ను గెలిపించాడు.కాగా, ఈ మ్యాచులో నెం.3లో దిగిన రహానె దూకుడు ప్రదర్శన చేశాడు. 14 బంతుల్లో నాలుగు బౌండరీలు, ఓ సిక్స్ సాయంతో 26 పరుగులు చేశాడు. ఆ తర్వాత రఘువంశీ (44బీ 32 బంతుల్లో 3ఐ4, 2ఐ6), రింకు సింగ్ (36బీ 25 బంతుల్లో 3ఐ4, 1ఐ6) అద్భుతంగా రాణించారు. అయితే దిల్లీ బౌలర్ మిచెల్ స్టార్క్ ఆఖరి ఓవర్లో అద్భుతంగా బౌలింగ్ చేసి కేకేఆర్ ను 204 స్కోరుకు కట్టడి చేశాడు. అయితే మ్యాచ్ అయ్యాక తన చేతికి తగలిన గాయంపై రహానె మాట్లాడాడు. తాను బానే ఉన్నట్లు స్పష్టత ఇచ్చాడు. కానీ మెడికల్ స్టాఫ్ మాత్రం.. పూర్తిగా చెక్ చేశాకే రహానె తర్వాతి మ్యాచులో ఆడాలా వద్దా క్లారిటీ ఇస్తామని తెలిపింది.

# త్రివిక్రమ్.. మరొకటి సెట్టయినట్లే..



టాలీవుడ్‌లో త్రివిక్రమ్ శ్రీనివాస్ మాయాజాలం గురించి అందరికీ తెలిసిందే. కథ, మాటలు, ఎమోషన్స్‌ను అద్భుతంగా మలిచే ఈ డైరెక్టర్ సినిమా కోసం అభిమానులు ఎప్పుడూ కూడా ఆసక్తిగా ఎదురుచూస్తారు. ఈసారి అల్లు అర్జున్‌తో తన నెక్ట్స్ ప్రాజెక్ట్ అనౌన్స్ అవుతుందని అంతా భావించారు. కానీ, అట్లీతో బన్నీ సినిమా సెట్ అవడంతో త్రివిక్రమ్ ప్లాన్స్ కాస్త వెనక్కి జరిగాయి. అయితే, త్రివిక్రమ్ ఖాళీగా ఉండే రకం కాదు. ఆయన తన కొత్త సినిమా కోసం ఇప్పటికే ప్లాన్ సిద్ధం చేసుకున్నాడు.ఈసారి అల్లు అర్జున్‌తో కంటే ముందు, మరో స్టార్ హీరోతో సినిమా రెడీ చేస్తున్నాడు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌లో ఈ కొత్త ప్రాజెక్ట్ తెరకెక్కనుంది. త్రివిక్రమ్ సినిమాలకు సంగీతం కీలకం. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ కంపోజ్ చేయనున్నాడట. థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు త్రివిక్రమ్ కథలకు ఎప్పుడూ కూడా ట్రెండ్ సెట్ చేస్తూ వస్తున్నాయి. 'అల వైకుంఠపురములో', 'అరవింద సమేత' సినిమాల్లో వీరి కాంబో అభిమానులను ఫుల్ ఎంటర్‌టైన్ చేసింది. ఇక గుంటూరు కారం సాంగ్స్ లో కొన్ని బాగానే హైలెట్ అయ్యాయి.ఇక త్రివిక్రమ్ చేయబోయే కొత్త సినిమా 2026 సమ్మర్‌లో రిలీజ్ కానుంది. షూటింగ్ త్వరలో మొదలవ్వనుందట. అయితే, ఈ సినిమాలో హీరో ఎవరన్నది ఇంకా అధికారికంగా కన్ఫర్మ్ కాలేదు, కానీ ఓ ఆసక్తికర అప్‌డేట్ బయటకొచ్చింది. త్రివిక్రమ్ ఈ సినిమాను విక్టరీ వెంకటేష్‌తో చేయబోతున్నాడని లేటెస్ట్ బజ్. వెంకీతో త్రివిక్రమ్ కాంబినేషన్ గతంలో చాలాసార్లు సెట్ కావాలని ప్లాన్ చేసినా, అది వర్కౌట్ కాలేదు.ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ ఫైనల్ అయినట్లు తెలుస్తోంది. వెంకటేష్‌తో 'నువ్వు నాకు నచ్చావు', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ రైటర్‌గా పనిచేశాడు. ఆ సినిమాలు సూపర్ హిట్ కావడంతో, వీరి కాంబో ఇప్పుడు డైరెక్టర్ హీరోగా ఎలా ఉంటుందన్న ఆసక్తి అందరిలోనూ ఉంది. ఈ సినిమా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, త్రివిక్రమ్ స్టైల్ ఎమోషన్స్‌తో రాబోతుందని అంటున్నారు. వెంకటేష్ గత సినిమాల్లో డిఫరెంట్ రోల్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. త్రివిక్రమ్ లాంటి డైరెక్టర్‌తో జత కడితే, వెంకీ మరో బ్లాక్‌బస్టర్ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సినిమాకు స్క్రిప్ట్ దాదాపు సిద్ధమైనట్లు సమాచారం. హారికా అండ్ హాసిని బ్యానర్‌లో ఈ సినిమాను జెట్ స్పీడ్‌లో పూర్తి చేయాలని త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నాడు.అల్లు అర్జున్‌తో త్రివిక్రమ్ సినిమా వాయిదా పడినా, ఆ ప్రాజెక్ట్ కూడా 2026లోనే సెట్స్ పైకి రాబోతుందని టాక్. బన్నీతో చేయబోయే సినిమా పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. 'అల వైకుంఠపురములో' లాంటి సూపర్ హిట్ తర్వాత, వీరి కాంబోపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కానీ, ఆ సినిమాకు ముందు వెంకీతో సినిమాను తీసి, అభిమానులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వాలని త్రివిక్రమ్ భావిస్తున్నాడు.

# నాని.. మొదటి రోజే బ్లాస్ట్ చేసేలా ఉన్నాడు



నాని నటిస్తున్న 'హిట్ 3: ది థర్డ్ కేస్' సినిమా మే 1 థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధంగా ఉన్న విషయం తెలిసిందే. ఎనౌన్స్ చేసినప్పటి నుంచే ఈ యాక్షన్ థ్రిల్లర్ చుట్టూ భారీ హైప్ నడుస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్ ఊపందుకోవడంతో, సినిమాపై అభిమానుల ఆసక్తి ఆకాశాన్ని తాకుతోంది. ఇక మొదటి రోజు ఆల్ ఇండియా తెలుగు షోలు 1,693 ఉండగా, ఇప్పటికే రూ.4.45 కోట్ల గ్రాస్ వసూలైనట్లు తెలుస్తోంది.హైదరాబాద్‌లోనే రూ.2.48 కోట్లతో దూసుకెళ్తోంది. ఈ నెంబర్లు సినిమా ఓపెనింగ్స్ ఎంత బలంగా ఉండబోతున్నాయో చెప్పకనే చెబుతున్నాయి. హైదరాబాద్‌లో బుకింగ్స్ 49.95% ఆక్యుపెన్సీతో ఊహించిన దానికంటే ఎక్కువగా నమోదయ్యాయి. తెలంగాణలో రూ.3.26 కోట్ల గ్రాస్‌తో బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కేవలం 182 షోలతో రూ.0.13 కోట్లు మాత్రమే వచ్చాయి.ఏపీలో అడ్వాన్స్ బుకింగ్స్ ఆలస్యంగా మొదలవడం దీనికి కారణం కావొచ్చు. అయినప్పటికీ, సినిమా విడుదల సమయానికి ఈ లెక్క పెరిగే అవకాశం ఉంది. నాని స్టార్‌డమ్, సినిమా కంటెంట్‌పై ఉన్న నమ్మకం ఈ బజ్‌ను మరింత పెంచుతున్నాయి. సినిమా ప్రమోషన్స్‌లో నాని పూర్తిగా ఇన్వాల్వ్ అయ్యాడు. రాష్ట్రాలు తిరిగి, ఈవెంట్స్, ఇంటర్వ్యూలతో అభిమానులను ఆకట్టుకుంటున్నాడు.ట్రైలర్‌లో చూపించిన యాక్షన్ సీక్వెన్సెస్, సస్పెన్స్ ఎలిమెంట్స్ యూత్‌ని బాగా ఆకర్షిస్తున్నాయి. 'ఏ' సర్టిఫికేట్ పొందిన ఈ సినిమా, 'హిట్' ఫ్రాంచైజ్‌లో మూడో చిత్రంగా భారీ అంచనాలతో రాబోతోంది. ఈ హైప్‌ను క్యాష్ చేసుకోవడానికి సరైన రిలీజ్ స్ట్రాటజీ చాలా ముఖ్యం. అయితే, ఏపీలో బుకింగ్స్ ఆలస్యం అభిమానులను కొంత నిరాశపరిచింది. గతంలో నాని సినిమాలైన 'హాయ్ నాన్న', 'సరిపోదా శనివారం'కి కూడా ఇలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి.అడ్వాన్స్ బుకింగ్స్ 4-5 రోజుల ముందు మొదలైతే, ప్రేక్షకులకు షో టైమ్స్, థియేటర్ ఎంచుకోవడం సులభంగా ఉంటుంది. ఇది ఓపెనింగ్స్‌ను మరింత బలంగా మారుస్తుంది. ట్రేడ్ వర్గాలు 'హిట్ 3' ఓపెనింగ్స్ గురించి చాలా ఆశలు పెట్టుకున్నారు. ఎందుకంటే ఈమధ్య కాలంలో సాలిడ్ సినిమా పడలేదు. హైదరాబాద్, తెలంగాణలో బుకింగ్స్ ట్రెండ్ చూస్తే, సినిమా మొదటి వీకెండ్‌లో భారీ కలెక్షన్స్ సాధించే అవకాశం ఉంది. ఏపీలో బుకింగ్స్ వేగం పెరిగితే, ఆల్ ఇండియా గ్రాస్ రూ.5 కోట్ల మార్క్‌ను అందుకోవచ్చని అంచనా.

# బ్లాక్ బస్టర్ హీరోయిన్లను అనిల్ లైన్‌లో పెట్టాడా?

టాలీవుడ్ లో రాజమౌళి తర్వాత అపజయమెరుగని డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి ఈ ఏడాది విక్టరీ వెంకటేష్ తో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమా చేసి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాకు అనిల్ చేసిన ప్రమోషన్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆడియన్స్ కు ఏం కావాలి? ఎలా చెప్తే ఒక విషయం ఆడియన్స్ వరకు వెళ్తుంది? లాంటి విషయాలు అనిల్ కు బాగా తెలుసు.సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి మెగాస్టార్ చిరంజీవితో సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. చిరూ కోసం అనిల్ నెక్ట్స్ లెవెల్ కథను రెడీ చేశాడని, సినిమాలో వింటేజ్ చిరూ కనిపిస్తాడని, ఫ్యాన్స్ మెగాస్టార్ ను ఎలా అయితే



చూడాలనుకుంటున్నారో తాను ఆయన్ని అలానే చూపిస్తానని ఇప్పటికే చెప్పి ఫ్యాన్స్ లో అంచనాలను పెంచాడు అనిల్.అయితే అనిల్ కేవలం కథతో మాత్రమే కాకుండా క్యాస్టింగ్ తో కూడా సినిమా గురించి మాట్లాడుకునేలా చేస్తున్నాడు. మెగా157 కోసం అనిల్ భారీ క్యాస్టింగ్ ను రంగంలోకి దింపుతున్నాడని తెలుస్తోంది. గతంలో రజినీకాంత్ తో కలిసి చంద్రముఖిలో నటించిన నయనతార, జ్యోతికను ఈ సినిమా కోసం అనిల్ తీసుకుంటున్నాడని అంటున్నారు.ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ సినిమాలో నయనతారను చిరంజీవికి జోడీగా సెలెక్ట్ చేశారని, ఈ పాత్ర కోసం ఆమె భారీగా ఛార్జ్ చేస్తుందని తెలుస్తోంది. ఇక చిరంజీవికి సోదరి పాత్రలో జ్యోతిక కనిపిస్తుందని, సినిమాలో జ్యోతిక పాత్ర చాలా ఎమోషనల్ గా ఉంటుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే నిజమైతే చంద్రముఖి జంటను అనిల్ మరోసారి కలిపినట్టు అవుతుంది.ప్రస్తుతం మెగా157 సెకండాఫ్ కు మెరుగులు దిద్దుతున్న అనిల్ రావిపూడి ఆ పని కోసం వైజాగ్ లో ఉన్నాడు. సెకండాఫ్ లోనే చిరంజీవి క్యారెక్టర్ చాలా కీలకమలుపు తీసుకుంటుందని, అక్కడినుంచే అతని పాత్ర కొత్త బాడీ లాంగ్వేజ్ తో పాటూ చిత్తూరు యాసలోకి మారుతుందని, దాని కోసం ఆల్రెడీ రిహార్సల్స్ లో అనిల్ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడని అంటున్నారు. సినిమా గురించి, స్క్రిప్ట్ గురించి ఇన్ని విషయాలు తెలుస్తున్నప్పటికీ ఆడియన్స్ కు మాత్రం క్యాస్టింగ్ పైనే ఎక్కువ ఆసక్తి నెలకొంది. చిరూ సినిమాలో నయనతార, జ్యోతికలను తీసుకోవడం వల్ల ప్రాజెక్టును మరింత సేఫ్ చేయడంతో పాటూ బజ్ కూడా పెరుగుతుంది. వీటన్నింటినీ లెక్కలో పెట్టుకునే అనిల్ ఈ ప్లాన్ చేశాడని తెలుస్తోంది. అన్నీ నిజమై, ఈ కాంబో సెట్స్ పైకి వెళ్తే చంద్రముఖిలానే మెగా157 కూడా బ్లాక్ బస్టర్ గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM